# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 18, డిసెంబర్ 2025 | 16 పేజీలు


వర్గపోరు రాజకీయానికి ఆజ్యం పోస్తున్నది ఎవరు..

బలం పెంచి గళం విప్పుతున్న అసమ్మతి నేతలు..

అవకాశం ఇస్తున్నారా.. ఆద మరిచి పోతున్నారా..

సీనియర్ల వాదనలో వాస్తవాలు లేదనుకుంటున్నారా..

కలగూర గంపలా మారిన తూర్పు కాంగ్రెస్ రాజకీయం..



# తూర్పులో సపరేట్ పాలిటిక్స్

మంగళవారం మంత్రి కొండ సురేఖ తూర్పు అభివృద్ధి పనుల్లో భాగంగా అసమ్మతి నేతలపై చేసిన వ్యాఖ్యలకు బుధవారం ఘాటుగా స్పందించారు. నాలుగు దశబ్దాలుగా పట్టిన జెండా విడవకుండా పార్టీకోసం పనిచేస్తున్నామని అన్నారు. చిల్లర గాళ్లంటూ సీనియర్ల మనోభావాలను దెబ్బతీసిన మాటలు మంత్రి హోదాలో మాట్లాడడాన్ని ఖండించారు. వైఎస్ఆర్సిపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ అంటూ పార్టీలు మారింది ఎవరో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. శాసనసభ ఎన్నికల్లో తేనేటి విందులు పెట్టి ఏకమై మెజార్టీతో గెలిపించింది మర్చిపోయారా అని గుర్తు చేశారు. స్వంత పార్టీలో ప్రతిపక్షాల మాదిరిగా చూస్తున్నారని ప్రస్తుత తేనేటి విందులే మింగుడు పడని విషంగా మారాయా అని ప్రశ్నించారు. పార్టీ పరువును రోడ్డు కీడుస్తూ చిల్లర పనులు చేసింది ఎవరో ప్రజలు గమనిస్తున్నారని హితువు పలికారు. ఎన్నికల్లో వ్యతిరేకంగా ప్రచారం చేసిన కార్పొరేటర్లనీ అక్కున చేర్చుకుని అసలు పార్టీ నాయకులను మరిచి పోయారని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో మంత్రి హోదాలో యే పాటి మెజార్టీ ఇచ్చారో ప్రజలకు అధిష్టానానికి తెలుసని హేద్దేవా చేసారు.



**వరంగల్ సిటి, ప్రభాతవార్త :** ఆవులు ఆవులు పోట్లాడుకుంటే లేగల కాల్లు విరగినట్లుగా మారింది వరంగల్ తూర్పు కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి. నలబై ఏళ్ళుగా జెండా పట్టుకొని పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలకు అవమానాలు తప్పడం లేదు. కష్టాల కడలిలో పార్టీని గెలుపిస్తు తూర్పు కాంగ్రెస్ లో తమ పాత్ర పోషిస్తూనే ఉన్నారు. ఏ పదవులకు నొచు కోకుండా ఏండ్ల తరబడి కుమిలి పోతున్నారు. పార్టీలు మారుతూ పదవులు అనుభవిస్తూ నిజమైన కార్యకర్తలకు మొండిచేయి చూపుతున్నారు. సొంత పార్టీ క్యాడర్ ను కాదని అనుచరులను అక్కున చేర్చుకోవడంతో అన్ని తానై నడిపిస్తున్నారు. అవమానాలు పడలేక అసమ్మతి గళాన్ని బాహాటంగానే వినిపిస్తున్నారు. మా కష్టంతో పదవులు పొంది చిల్లరగాల్లు అనడంపై సీనియర్లు అవమా నకరంగా భావిస్తున్నారు. కొండా చేసిన వ్యాక్యలు వెనక్కి తీసుకోవాలని అసమ్మతి కూటమి గళం వినిపించడంతో తూర్పు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

2 లో..



16 లో..

# ప్రశాంతంగా పోలింగ్

- 88.48శాతం పోలింగ్ నమోదు
- పోలింగ్ పరిశీలించిన అబ్జర్వర్ రవికిరణ్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ**

జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నాం 1గంట వరకు జరిగిన పోలింగ్‌లో 88.48 శాతం నమోదు అయ్యిందన్నారు. మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో దేవరుప్పుల, పాలకుర్తి మండలంలో పలు పోలింగ్ కేంద్రాలని ఎన్నికల అబ్జర్వర్, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి ఓటింగ్ సరళిని, పోలింగ్ ఏర్పాట్లు, ఓటు వేసేందుకు ఏర్పాటుచేసిన ఓటింగ్ కంపార్ట్మెంట్,



9లో..

# భవిష్యత్తుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి

## నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ సిటీ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

నగరంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ ఛాంబర్ లో డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ లో భాగం గా నగరం లో 0 5 సం. మద్య వయస్సు గల పిల్లల మానసిక వికాసం పక్వత కోసం అందుకు అనువైన కార్యక్రమాలకు డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు రూపకల్పన చేయాలని అన్నారు. డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు దేశం లోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన

# మూడో విడత పోలింగ్ ప్రశాంతం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### పటిష్టమైన బందోబస్తు మధ్య

### కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ

**కొత్తగూడెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీ దేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా ఇది 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు. మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీ దేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి మరియు బ్యాలెట్ పేపర్లను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని, ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ, ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.



### పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా టేకులపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షి స్తూ, ఓటింగ్ సజావుగా జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ పేపర్లు, సీలింగ్ విధానం, ఓటర్ల రిజిస్టర్, పోలింగ్ సిబ్బంది హాజరు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులు త్రాగునీరు, ర్యాంప్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడిన జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదేశించారు. సమస్యాత్మక పరిస్థితులను తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏ చిన్న లోపం కనిపించినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, మండల స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## తూర్పులో సపరేట్ పాలిటిక్స్

(మొదటి పేజీ తరువాయి..)

ఏ పార్టీకి పోయి వచ్చినా కాంగ్రెస్ పార్టీ నుండి నిల్చున్న అభ్యర్థులను గెలిపించిన ఘనత సీనియర్లదేనని ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేటర్లు మంత్రిని కలవాలంటే ఓ అనామకుని అనుమతి కావాలంటే ఇంతకన్నా దారుణం ఏమైనా ఉందా అని అన్నారు. ఓ మాజీ రౌడీషీటర్ చేతిలో వరంగల్ తూర్పు భవిష్యత్తును పెట్టారని ఆవేదన తెలిపారు. స్వపక్షం ప్రతిపక్షం తేడా లేకుండా అక్రమ కేసులు పెట్టిన ఘనత మీది కాదా అని నిలదీశారు. పార్టీలో కనీసం కార్యకర్త హోదా లేని వ్యక్తి దగ్గరికి కార్పొరేటర్లు నాయకులు వెల్లి నిల్చోవాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్లను చిల్లరగాళ్లు అన్న మాటలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తూర్పు కాంగ్రెస్ నేతలు ఇలా వర్గపోరుతో బురద జల్లుకుంటే ప్రజల్లో పలచన అవుతారని అభిమానులు కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే అధిష్టానం చొరవ తీసుకొని వరంగల్ తూర్పు రాజకీయాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు మేధావులు హెచ్చరిస్తున్నారు.

## ఐ ఎల్ పి ఏ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జడ్జీలకు ఆహ్వానం

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ఈనెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగూడెం క్లబ్బులో జరగబోయే ఇండియన్ లాయర్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జిల్లా కన్వీనర్ గోపికృష్ణ బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్.సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, అదనపు సీనియర్ జడ్జి కర్నాటి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వనం వినయ్ కుమార్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు లను శనివారం జరగబోయే సమావేశానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుంకర భానుప్రియ , పట్టుపల్లి నిరంజన్ రావు,అంబటి రమేష్, ఎండి సాధిక్ పాషా ,ఎర్రపాటి కృష్ణ , వి .హరి, ఎర్ర కామేష్, విజయ్ తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ పరిస్థితులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. జిల్లాలో పంచాయితీ ఎన్నికల మూడో విడత పోలింగ్ లో భాగంగా జూలూరుపాడు మండలం పాపకొల్లు, సుజాతనగర్ మండలం సర్వారం, లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ, టేకులపల్లి, దాసుతండా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులలో ఉన్న పోలింగ్ అధికారులు,పోలీస్ అధికారులు,సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులంతా అప్రమత్తతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులంతా బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన..అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం

**ఏన్కూరు,డిసెంబర్17, ప్రభాతవార్త:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన నేపథ్యంలో బుధవారం ఏన్కూరు మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించారు.మండల పరిధిలోని తూతక్క లింగ న్నపేట..కోదండరాంపురం తండా.. తిమ్మరావుపేట.. సూర్యతండా.. గార్లఒ డ్డు..అక్కినపురం తండా. .రేపల్లెవాడ.. భద్రుతండా..క్రిటికల్ పోలింగ్ కేంద్రా లలో బందోబస్త్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ప్రశాంత వాతావరణం లో జరిగిన ఎన్నికలు అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘి స్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు.శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు..స్థానిక ప్రజలకు..రాజకీయ నాయకులు.. సహకారం అందించాల ని ఆయన అన్నారు.సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్స వ ర్యాలీలకు అనుమ తి లేదని..నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆ యన అన్నారు.

# డ్రోన్ ద్వారా తక్కువ ఖర్చుతో లాభదాయక వరి సాగు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**బూర్గంపహాడ్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ ద్వారా విత్తనాలు మందులు పిచికారి చేయడంతో లాభదాయకమైన వరి సాగు చేయవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో డ్రోన్ సాంకేతికత ద్వారా నేరుగా వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో లాభదాయకంగా వరి సాగు చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా వరి విత్తనాలను నేరుగా వెదజల్లడం, అలాగే గడ్డి మందులు, పురుగుమందులను పిచికారీ చేయడం ద్వారా కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా సమయం ఆదా కావడంతో పాటు పంట స్థాపన సమానంగా జరిగి మంచి దిగుబడులు సాధించవచ్చని ఆయన అన్నారు. రైతులు ఈ విధమైన ఆధునిక పద్ధతులను స్వీకరించి వ్యవసాయంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి భరత్ మాట్లాడుతూ, డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే విధానంలో సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ విత్తనాలు సరిపోతాయని, దీంతో విత్తన వ్యయం తగ్గుతుందని వివరించారు. ఈ విధానం ద్వారా సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గడంతో పాటు రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే ప్రత్యక్ష ప్రదర్శనను వీక్షి ంచి, ఈ ఆధునిక సాంకేతికత ప్రయోజనాలపై అవగాహన పొందారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రోన్ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం రైతుల్లో ఆధునిక సాంకేతికతపై నమ్మకాన్ని పెంచి, తక్కువ ఖర్చుతో లాభదాయకమైన వరి సాగుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త శివ, ఏడిఏ తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలన

◆ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు

◆ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ఇబ్రహీం నగర్, గొల్లపల్లి, బత్కపల్లి, నంచర్ల, గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు



నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షి స్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల కు మరియు సిబ్బందికి ఎస్పీ అశోక్ కుమార్ భద్రత పరమైన పలు సూచనలు

# పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లాలో 3వ దశ పోలింగ్‌లో భాగంగా ధర్మపురి మండలంలోని జైన, రాజారాం, రాయపట్నం గ్రామాలు, ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి, గుల్లకోట గ్రామాలు, పెగడపల్లి మండలంలోని నంచర్ల, బతికేపల్లి గ్రామాలు, అలాగే వెల్గటూర్ మరియు గొల్లపల్లి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది హాజరు, మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, త్వరితగతిన పూర్తి అయ్యేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆర్ ఓ అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, నోడల్ ఆఫీసర్లు రఘువరన్, నరేష్, మదన్మోహన్, రేవంత్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, సంబంధిత ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు సత్వర సేవలు అందిస్తాం



## జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఎస్.మధు కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

పెన్షనర్లకు ట్రెజరీ శాఖ తరపున సత్వర సేవలు అందిస్తామని జిల్లా ట్రెజరీ అధికారి ఎస్.మధు కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకలు రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 116 మంది విశిష్ట పెన్షనర్లను డైరీ,క్యాలెండర్, మెమోంటో,పిలుపు పత్రికలు అందించి ఘనంగా జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మధు కుమార్,రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి చేతుల మీదుగా సన్మానిం చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎ.టి.వో మధుకుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధుల ను అభినం దించారు. టి.పి.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 నవంబర్ 30 వరకు రిటైర్మెంట్ ఆయిన వారికి పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని,పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలని,మెరుగైన ఫిట్మెంట్ తో పీఆర్సి మంజూరు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావ్,ఎమ్.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బొబ్బటి కరుణ,కట్ట గంగాధర్,ఎమ్.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివా నందం,మల్యాల అధ్యక్షుడు వీరారెడ్డి,వివిధ మండలల కార్యవర్గాల ప్రతి నిధులు,సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## అదుపుతప్పి కారు బోల్తా!!! మహిళ మృతి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండలంలోని నర్సాపూర్ గ్రామ శివారులోని మూలమలుపు వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్సై చల్లా రాజు తెలిపిన వివరాలప్రకారం.. భూపాలపల్లి సింగరేణిలో ఉద్యోగం చేస్తున్న అల్వాల దేవేందర్ తన సొంత గ్రామమైన నర్సంపేట మండలం గురిజాలకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చి, తిరిగి వెళ్తున్న క్రమంలో



నర్సాపూర్ మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతడి భార్య అపర్ణ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్వర్ణకార సంఘాల ఆధ్వర్యంలో కండ్లపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం

### స్వర్ణకారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా : తోగిటి సురేందర్

బీర్‌పూర్ ప్రభాత వార్త:


జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల పోరు హోరహోరిగా సాగింది. ఈ హోరాహోరీ పోరులో కండ్ల పెల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోగిటి సత్తవ్వ అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా మండలంలోని స్వర్ణకారులు అంతా కలిసి స్వర్ణకారుల సంఘం తరఫున సర్పంచ్ గా విజయం సాధించిన కండ్లపల్లి సర్పంచ్ అభ్యర్థి తోగిటి సత్తవ్వ, ఆమె కుమారులు తోగిటి సురేందర్, బ్రహ్మం లను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తరపున సురేందర్ మాట్లాడుతూ మండలంలో స్వర్ణకారుల అభ్యున్నతికి అభివృద్ధికి కృషి చేస్తానని, సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించడానికి అండగా నిలబడిన మండలంలోని స్వర్ణకార కులస్తులకు కండ్లపల్లి గ్రామ ప్రజలకు అందరికీ ధన్యవాదములు తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు తోగిటి శ్రీను, ఉపాధ్యక్షులు ఏలేశ్వరం సత్తన్న, శ్రీరాముల మురళి, శ్రీరాముల లక్ష్మీ నారాయణ, ఏలేశ్వరం రవి, గుగ్గిళ్ళ సత్యనారాయణ, బెజ్జారాపు గంగా చారి, ఎల్లేశ్వరం చారి, తోగిటి నాగభూషణం, వడ్లూరి రవి మరియు స్వర్ణకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య మురికి నీరు

### -పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోని బైపాస్ రోడ్డు 1వ వార్డు సీతారాం నగర్ లో జనావాసాల మధ్య మురుగునీరు ప్రవేశిం చడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ, పిల్లలు రోగాల పాలవు తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మురికి కాలువలు నిర్మిం చకపోవడంతో మురుగునీరు అంతా రోడ్లమీద పారుతూ నీరు ఎక్కువైన కొద్దీ ఇళ్లలోకి కూడా వస్తుందని ఈ సందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందికి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవట్లేదని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,సిబ్బంది స్పందించి మురుగు కాలువలు నిర్మించి మురుగు నీరు ఇళ్లలోకి, రోడ్లమీద పారకుండా తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.






## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మూడో దశలో కాటారం, మల్హార్, మహాముత్తారం, మహదేవపూర్ మండలాలలో జరుగుతున్న గ్రామ పంచాయతీ పోలింగ్ ప్రక్రియను బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి పరిశీలించారు. గుర్తించిన 35 క్రిటికల్ మరియు సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం ద్వారా పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. కాటారం మండలంలో 9, మహదేవపూర్ మండలంలో 15, మల్హార్ మండలంలో 11 మొత్తం 35 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. అలాగే 32 మంది సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షి స్తున్నారని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి

**-జిల్లా అదనపె కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

కాటారం/మహముత్తారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మూడో దశ గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ పలు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.మహాముత్తారం మండలంలోని పోలింగ్ కేంద్రాన్ని, అలాగే వజినేపల్లి గ్రామ పంచాయితీలోని పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం కాటారం మండలంలోని చింతకాని గ్రామ పంచాయితీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.అలాగే కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయితీ పోలింగ్ కేంద్రం, మల్హార్‌రావు మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయితీ పోలింగ్ కేంద్రాలను కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ పడాల అశోక్ కుమార్ పోలింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓట్లు లెక్కింపు కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని



# కోతలు లేని కొనుగోళ్లను చేపట్టాలి

**అన్నదాతల ఆక్రోషణ**

**మధ్య దళారులతో మోసపోతున్న పత్తి రైతులు**

**కోతలతో పాడి రైతుల ఆవేదన**

**నియంత్రించాల్సిన అధికారుల గల్లంతు**

చిట్యాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

రైతన్నలు ఆరుగాలం కష్టపడి ఉత్పత్తి చేసిన వంటలకు గిట్టుబాటు ధర అందడం లేదు. లైసెన్సులు లేని మధ్య దళారుల మధ్య పత్తి



రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గిట్టుబాటు ధర సాకుతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ సాకుతో తీవ్రంగా కోతలు విధిస్తున్నట్లు రైతన్నలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. మండల కేంద్రంలో కాటన్ ఇండస్ట్రీలు రెండు ఉన్నాయి. రైతులు అతివృష్టి కారణంగా తీవ్రంగా నష్టపోయారు. ఉత్పత్తి చేసిన అతి తక్కువ పతి ఉత్పత్తులను ఒకేసారి ఇండస్ట్రీలకు తీసుకువస్తున్నారు. రైతుల దుస్థితిని ఆసరాగా తీసుకుంటున్న లైసెన్స్ లు లేని మధ్య దళారులు మార్కెట్ కు వచ్చిన పత్తి ఉత్పత్తులకు అతి తక్కువ రేట్లకు పత్తిని కొనుగోలు చేసి, మిల్లర్ల యాజమాన్యం, సీసీఐ అధికారులు మద్దతు ధరలను కల్పిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. రైతులను నిలువు దోపిడీ చేస్తూ, అక్రమాలకు పాల్పడుతున్న యాజమాన్యాలపై, సిసిఐ అధికారులపై చర్యలు




తీసుకోకుండా సంబంధిత అధికారులు మామూళ్లకు అలవాటు పడి చోద్యం చూస్తున్నారని విమర్శలు ఉన్నాయి. పత్తి ఉత్పత్తులు తీవ్రస్థాయిలో తగ్గి నష్టాలను చవిచూసిన రైతులకు అప్పులు అదనంగా భారమై ఆత్మహత్య లు చేసుకుంటున్న స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ తంతు ఇలాగే కొనసాగితే రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయ్యే పరిస్థితిలు గోచరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల మండల కేంద్రానికి చెందిన ఓ రైతు పత్తి ఉత్పత్తులను కాటన్ ఇండస్ట్రీకి తీసుకువెళ్లి నట్లు తెలిసింది. సీసీఐ అధికారులు నిర్ణయించిన రేటును చూసి తన పత్తిని నిప్పంటించేందుకు యత్నించినట్లు సమాచారం. గమనించిన ఇండస్ట్రీ యాజమాన్యం రైతును అదుపు చేసేందుకు ప్రయత్నించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. రైతుల దీన పరిస్థితిని అర్థం చేసుకోకుండా రైతన్నలను గుల్ల చేసేందుకు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు రైతన్నలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. రైతులు ఉత్పత్తి చేసిన పత్తి పంటలను ఏ లాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పత్తి పంటలను క్వింటాల్ కు ఐదు నుండి 7 కిలోల వరకు కోత విధిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. పత్తి విక్రయాల్లో కోతలు విధిస్తే ఉపేక్షి ంచేది లేదని, రైతన్నలు హెచ్చరియిస్తున్నారు. ఇది ఇలా ఉండగా అతి భారీ వర్షాలతో రైతన్నలు ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో నైన్ పాక, గోపాలపురం, చిట్యాల, నవాబుపేట గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో గిద్దె ముత్తారం, అందుకు తండా, జడల్ పేట, ఒడితల, దూతుపల్లి, చల్లగరిగ గ్రామాలలో ఏర్పాటు చేశారు. మ్యాక్స్ ఆధ్వర్యంలో మండలంలోని చల్లగరిగ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. తేమ శాతం పేరుతో కొనుగోలు కేంద్రాల బాధ్యులు ధాన్యాన్ని కోతలు విధిస్తూ



సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనబోతే కొరవి, అమ్మ బోతే అడవి అన్న చందంగా తమ పరిస్థితి గోచరిస్తుందని వాపోతున్నారు. ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న పత్తి మిల్లర్ల యాజమాన్యం, ఐకెపి సెంటర్ల బాధ్యులపై చర్యలు తీసుకొని తమకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కాగా ఈ విషయమై వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ని వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

## శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కలెక్టర్

కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



జిల్లాలో నిర్వహించిరెండో సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల మూడో దశ పోలింగ్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మూడో దశలో భాగంగా కాటారం, మహాదేవ్‌పూర్, మహముత్తారం, మల్హార్‌రావు మండలాల్లో పోలింగ్ నిర్వహించగా, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు దశల వారీగా ఓటింగ్ శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. మూడో దశలో మొత్తం సగటు 84.02 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. కాటారంలో 82.28, మహదేవపూర్ లో 84.38, మహా ముత్తారంలో 86.42, మల్హార్ లో 83.80 పోలింగ్ జరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.

## వరద నీటిలో కొట్టుకుపోయిన చెక్ డ్యామ్

మంథని రూరల్ ప్రభాతవార్త;

మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామ శివారులోని మానేరు నదిలో నిర్మించిన చెక్ డ్యామ్ బుధవారం అకస్మాత్తుగా వచ్చిన వరదకు కొట్టుకుపోయింది. గత ప్రభుత్వంలో నిర్మించిన ఈ చెక్ డ్యామ్ ఒకసారిగా కొట్టుక పోవడంతో నాణ్యత లో లోపాలు బయటపడ్డాయి. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన చెక్ డ్యామ్ అకస్మాత్తుగా వచ్చిన వరదకు కొట్టుకుపోవడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. చెక్ డ్యామ్ నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ తో పాటు సంబంధిత అధికారుల పైన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ చెక్ డ్యామ్ కొట్టుకపోవడం పట్ల ఉన్నతాధికారులు విచారణ జరిపి దోషుల పైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ముందస్తు క్రిస్మస్ సంబురాలు

ముత్తారం, ప్రభాతవార్త:

మంథని పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రంలోని కల్వరి చర్చిలో బుధవారం ముందస్తుగా క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రెసిడ ెంట్ ఐతు డేవిడ్ మాట్లాడుతూ క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. అనంతరం కేక్ కట్ పంచి, వేడుకలను నిర్వహించారు. మంథని పాస్టర్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు శనిగరపు జయరాజ్, జనరల్ సెక్రటరీ కన్నూరి అశోక్, కోశాధికారి ఆరమల్ల ౬దేవకృపాకర్, సభ్యులు చెరుకు సుదర్శన్, కాసిపేట జోసప్, మంథని నవీన్, కాసిపేట ఎస్తేర్ పాల్గొన్నారు.

# సింగరేణి సొమ్ముతో సీఎం ఫుట్‌బాల్...!!

**సింగరేణి కార్మికుల సొమ్ము**

**10కోట్ల దుబారా ...!!**

**సింగరేణిలో రాజకీయ అవినీతి**

**అంతం బీఎంఎస్ తోనే సాధ్యం**



భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ బ్రాంచి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి బ్రాంచి ఉపాధ్యక్షులు వెల్లబోయిన సుజేందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి ,అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల రక్తాన్ని చెమటగా మార్చి భూగర్భం నుంచి నల్లబంగారాన్ని వెలికితీస్తున్న సింగరేణి కార్మికులకు, మరోవైపు భావిభారత పౌరులైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కాం గ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తున్నది. తమ కష్టార్జితాన్ని ప్రైవేట్ ప్రోగ్రాం కోసం దుబారా చేస్తుండటంపై సింగరేణి కార్మికులు భగ్గుమంటున్నది. సొంత డబ్బులతో చేస్తున్నట్టు ప్రచారంరేవంత్ సర్కారుచేసుకోవడం కార్మిక లోకం కన్నెర్ర చేస్తుందన్నారు.సింగరేణి ప్రగతి కోసం కార్మికులు రేయింబవళ్లు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారు. తాము కొవ్వొత్తిలా కరిగిపోతూ జాతికి కరెంటు వెలుగులు అందిస్తున్నారు. ఇలాంటి కార్మికుల రక్తమాంసాలతో పోగయిన సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం తమ సోకులకు వాడుతున్నది. సింగరేణి సంస్థకు సంబంధించిన డబ్బును ఇష్టారాజ్యంగా వాడటాన్ని కార్మికలోకం వ్యతిరేకిస్తున్నది.గుట్టల్లా బకాయిలుసింగరేణి ఆర్థిక పరిస్థితి బాగాలేదు. ప్రతి నెలా డీజిల్, వేతనాలు, సంస్థ నిర్వహణ ఖర్చుల కోసం సంస్థకు రూ.3 వేల కోట్లు అవసరమవుతున్నాయి. ఈ మేరకు ఆదాయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంస్థ నిర్వహణకు ప్రతినెలా బ్యాంక్‌ల నుంచి ఓవర్‌డ్రాఫ్ట్ (ఓడీ)పై ఆధారపడుతున్నది. అంటే తాత్కాలికంగా అప్పు తీసుకోవాల్సి న పరిస్థితి నెలకొన్నది. దీనికి ప్రభుత్వ నిరక్ష్యమే కారణం . ఈ ఏడాది జూలై నాటికి రాష్ట్ర విద్యుత్తు సంస్థలు సింగరేణికి రూ.23,311 కోట్లు బకాయిపడ్డాయి. డిసెంబర్‌కు ఇవి దాదాపు రూ.29 వేల కోట్లకు చేరాయి. సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో మూడోవంతు మన రాష్ట్రమే వాడుకుంటున్నది. కానీ బకాయిలను మాత్రం చెల్లించడంలేదు.బొగ్గు సరఫరాను నిలిపివేస్తామని ఏకంగా సింగరేణి హెచ్చరికలు జారీచేసింది. ఈ బకాయిలిప్పించాలని తరుచూ ట్వీ తో పాటు సింగరేణి యాజమాన్యం ప్రభుత్వాన్ని కోరుతున్నా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించడం లేదు. సింగరేణి బకాయిలు విడుదల చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ తీలీళీ ఇటీవలే కేంద్ర బొగ్గుశాఖ మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినా ఫలితం లేకుండా పోయింది. గారికి పిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగింది.ఓవైపు సంస్థకు భారీ ఎత్తున బకాయి ఉంటూనే, మరోవైపు ఉన్న నిధులను కూడా అడ్డగోలుగా ఖర్చు చేస్తుందని ఆరోపించారు. సింగరేణి సంస్థలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాజకీయ జోక్యం పెరిగింది. ప్రభుత్వ మంత్రుల పలుకుబడి ఉన్న మున్సిపాలిటీల్లో వీధి దీపాలు, ఇతర సౌకర్యాలకు సింగరేణి నిధులు కేటాయించారూ వాస్తవానికి వీటిని మున్సిపల్‌శాఖ ఇవ్వాల్సి ఉండగా, సింగరేణి నిధులను ఇష్టారాజ్యంగా వాడేస్తున్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యే పేరు ప్రతిష్టల కోసం జాబ్ మేళాల పేరిట సంస్థ నిధులను వాడుకోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా దుబారాను తగ్గించి, సొమ్మును సింగరేణి అభివృద్ధికి వినియోగించాలని కోరారు.సింగరేణి సంస్థ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం దుబారా చేయడం బాగా పెరిగింది. కార్మికుల కష్టార్జితాన్ని రేవంత్ సర్కారు ఇష్టారీతిన ధారాదత్తం చేస్తున్నది. కార్మికుల రక్తమాంసాలతో పోగుచేసిన రూ.పది కోట్లను ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం సీఎం రేవంత్‌రెడ్డి విలాసాల కోసం ఖర్చు చేయడం దుర్మార్గం. కార్మికుల విద్య, వైద్యం, సంక్షేమం కోసం ఖర్చుచేయాల్సి న నిధులను ఇలా విచ్చలవిడిగా దుర్వినియోగం చేయడాన్ని ఖండిస్తున్నాం. 25.12.2025 రోజున హైదరాబాద్ లో బి ఎం ఎస్ రాష్ట్ర కార్యాలయము ప్రారంభోత్సవమునకు అధిక సంఖ్యాలో ఏరియా కమిటీ సభ్యులు, పిట్ కమిటీ సభ్యులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంద్రాల మల్లయ్య కటకం శ్రీనివాస్ కేంద్ర కమిటీ నాయకులు బ్రాంచి కార్యదర్శులు పని రమేష్ ,కదారి శంకర్, నారాయణ, బత్తుల స్వామి , కటకం శ్రీనివాస్ , పిట్ సెక్రటరిలు అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ శ్రీ. పొట్టి శ్రీరాములు, భాస్కర్ , రాజు , పునీత్ రావు , ఆడప రాజు, శీలం రాజు , నాగుల రాజయ్య పాల్గొన్నారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. స్థానిక సంస్థల్లో భాగంగా మూడో విడత ఎన్నికలు అధికారులు నిర్వహించారు. మొత్తం 30 గ్రామ పంచాయతీలకు ఒక గ్రామం ఏకగ్రీవం కాగా 29 పంచాయతీలకు 90 ఏమది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే 258 వార్డులగాను 35 వార్డులు ఏకగ్రీవం కాగా 223 వార్డులకు 564 అభ్యర్థులు పరిధిలోని నిలిచారు. కాగా పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు కొనసాగింది.

**– చెన్నారావుపేట మండలంలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు...:** కాగా మండలంలో మొత్తం31, 351 మంది ఓటర్లకు గాను 28163 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం జిల్లాలోనే చెన్నారావుపేట మండలం 89. 83 శాతం అత్యధిక పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాలను చేరుకొని ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**–పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్...:** జిల్లా కలెక్టర్ సత్య శారద



మండలంలోని పలు గ్రామాలకు వెళ్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, మండల స్పెషల్



ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, ఎంపీడీవో వెంకటసాయిశివానంద్, తాసిల్దార్ అబిద్ అలీ తోపాటు ఇతర అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి తిరిగి ఓట్ల లెక్కింపును చేపట్టారు. అలాగే అన్ని పోలింగ్ కేంద్రాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది శిబిరాలను ఏర్పాటు చేశారు.

**–పోలీసుల పటిష్ట బందోబస్తు...:** కాగా గ్రామపంచాయతీ ఎన్నికలవేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం ప్రహారకాస్తు శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేశారు. ఏదేమైనాప్ప టికీ మండలంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# కొనుగోలు కేంద్రంలో వడ్ల దొంగతనం

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత రైతు**

నల్లబెల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



ఆరు కాలం కష్టపడి అన్నదాత పండించిన పంటను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన మండలంలోని గోవిందా పూర్ గ్రామ



పంచాయతీ పరిధిలోని కొనుగోలు కేంద్రంలో చోటుచేసుకుంది. బాధిత రైతు భూక్య శారద కథనం ప్రకారం తనకున్న రెండు ఎకరాల పొలంలో వరి సాగు చేసి పండించింది. ఈ నేపథ్యంలో పంట చేతికి రావడంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ఆ వరి ధాన్యాన్ని విక్రయించేందుకు మంగళవారం ఉదయం తరలించింది. కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ఆలస్యం కావడంతో అక్కడే వర్గాన్ని కుప్పగా పోసినట్లు పేర్కొంది.ఇది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి వరి ధాన్యాన్ని దొంగిలించినట్లు బాధిత రైతు పేర్కొంది. దొంగిలించబడ్డ వరి ధాన్యం విలువ సుమారు 50 వేల రూపాయల విలువ చేస్తుందని బాధితురాలు వాపోయింది.కొనుగోలు కేంద్రాలలో ఈ దొంగతనం జరగడం ఏమిటని పలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వి. గోవర్ధన్ పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి పార్టీల టై అఫ్

**పెద్దవి విరుస్తున్న స్థానిక పార్టీ నాయకులు.**

చిట్యాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల లో బి ఆర్ఎస్, బిజెపి పార్టీలు టై అఫ్ అయ్యాయి. బిజెపి పార్టీ సిద్ధాంతాలు, వేరుగా ఉన్నప్పటికీ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలో రెండు పార్టీలు కలిసి పనిచేయడం పట్ల స్థానిక పార్టీల నాయకులు పెదవి విరుస్తున్నారు. ఈ టైప్ వ్యవహారం బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల, జిల్లా పార్టీ ఆదేశాల అనే మీమాంసలో స్థానికులు పడ్డారు. మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గోపాలపురం గ్రామంలో పోటీ చేసిన బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొర్రె శశి కుమార్ గెలుపొందారు. మిగతా సర్పంచ్ అభ్యర్థుల గెలుపు ఎక్కడ కనబడలేదు. మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేసిన మండల పార్టీ అధ్యక్షుడు వార్డు సభ్యుడుగా గెలుపొంది. ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. అధ్యక్షుడితోపాటు మరో ఇద్దరు వార్డు సభ్యులుగా గెలుపొంది సత్తా చాటారు. కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీల మధ్య పోటీలు కొనసాగినప్పటికీ బిజెపి పార్టీ మూడు వార్డు సభ్యుల్లో గెలుపొంది పార్టీ ఉనికిని కాపాడుకుంది. అయితే బి ఆర్ ఎస్ పార్టీ బలపరచడం వల్ల బిజెపికి మూడు వార్డు సభ్యుల స్థానాలు దక్కాయని వివిధ పార్టీల నాయకులు చెబుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో బి ఆర్ఎస్, బిజెపి పార్టీలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కలిసి పనిచేయడం , భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ఈ తంతు కొనసాగుతుందనే అపోహలో మండల ప్రజలు ఉన్నారు. బద్ధ శత్రువులుగా ఉన్న రెండు పార్టీలు కలిసి పనిచేయడం చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా సతికిలబడిన విషయాన్ని స్వయంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రం పార్టీపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఈ రెండు పార్టీలు కలిసి పనిచేసే అవకాశాలు, ఉంటాయా, లేదా అనే అంశాలను మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా మండల కేంద్రంలో మూడు వార్డు సభ్యులను బిజెపి పార్టీ తైవసం చేసుకుని ఉప సర్పంచ్ గిరిని దక్కించుకుంది.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్, 6వారల సైబర్ అవగాహన కాంపెయిన్" కార్యక్రమలో భాగంగా, సైబర్ క్రైమ్ ఆధ్వర్యంలో బుధ వారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో సైబర్ నేరాలపైనా పోస్టర్ లను విడుదల చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, ఓ టి పి లను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, బెదిరింపుల గురించి భయపడవద్దని అన్నారు. డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు. మీరు ఏదైన మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్, www.cybercrime.gov.in, క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# స్థానికంలో కాంగ్రెస్ హవా

### 17 సర్పంచులకు 13 కైవసం
### మూడు చోట్ల బీఆర్ఎస్
### ఒకచోట బిజెపి గెలుపు
### అత్యధిక ఓట్లతో పేరూరులో కూటమి అభ్యర్థి గొడ్డే సరోజిని విజయం





**ప్రభాతవార్త వాజేడు** గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించగా బిఆర్ఎస్ నాలుగు చోట్ల గెలుపొంది బలమైన పోటీని ఇచ్చింది. ఒక స్థానంలో బిజెపి బలపరిచిన అభ్యర్థి విజయం సాధించారు. మండలంలోని టేకులగూడెం చిడెం బాలకృష్ణ, కృష్ణాపురం, పూనెం విజయ బాబు, ధర్మవరం కాక సుమతి, చెరుకూరు వాసం రాజ బాబు, చీకుపల్లి గొంది సత్యనారాయణ, గుమ్మడిదొడ్డి బొదేబోయిన భరత్, దూలాపురం యాలం విజయలక్ష్మి కొంగాల ఆలం కళ్యాణి, మురుమూరు మడకం సుభద్ర, నాగారం బొదెబోయిన స్వరూప, పూసూరు దబ్బాకట్ల సుమన్, లు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గా గెలువగా చింతూరు తెల్లం సుమాంజలి, అయ్యవారిపేట మడకం బెనిని, పెదగొల్లగూడెం బీరబోయిన పార్వతి లు బి ఆర్ యస్ బలపరచగా విజయం సాధించారు, ఎడ్జర్లపల్లి గ్రామపంచాయతీలో బిజెపి బలపరిచిన అభ్యర్థి అట్టం మమత విజయం సాధించగా చంద్రుపట్లలో ఇండిపెండెంట్ అభ్యర్థి అనుముల సంధ్యారాణి విజయం సాధించారు, పేరూరులో కూటమి అభ్యర్థి గొడ్డె సరోజినీ అత్యధిక మెజారిటీ తో విజయం సాధించారు.

# పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా ఆగం అవుతున్న యువత

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17**

రాయపర్తి మండల కేంద్రము లో ఎదుగుతున్న యువతను గుట్టు చప్పుడు కాకుండా బలిచేస్తున్న గుడుంబా. చిన్న వయస్సు లోనే భర్తను కోల్పోయి అనాథ గా మారుతున్న కుటుంబం. గుట్కుమనిపిస్తున్న గుడుంబా సార. గుడ్లప్పగించి పహారా కాస్తున్న ఎక్సైజ్ శాఖ. పల్లె కొంపల్లో బస్తి గల్లిలో పాడువుతున్న దేశ భవిత. గుట్కా గంజాయి మత్తు యువతను పట్టి పీనిగలను చేసి పాడెక్కిస్తుంది. పల్లెలో గుడుంబా పట్టపగలే ఒల్లు విరుచు కుంటుంటే ప్రభుత్వం దీనిని అరికట్టకపోతే పడచుదనం బలహీనమై పని చెయ్యలేని తనం మధ్యనే ముసలితనం దాపురిస్తుంది. రాయపర్తి మండల కేంద్రంలో సుమారుగా ఆరు గుడుంబా సెంటర్లు ఉన్నట్లు సమాచారం. ఎక్సైజ్ శాఖ చూసి చూడనట్లు కళ్ళు మూసుకుందా, బాధ్యత మరిచి యువత కన్నవారికి భారమోతుంటే ఎక్సైజ్ శాఖ ఎరులై సంధుల్లో పారుతున్న సారను అరికట్టి ద్రుష్టి సారించాలి ప్రజలు కోరుతున్నారు. యువతను కాపాడుకోవడం సామాజిక బాధ్యతగా మనం గ్రహించాలి. ప్రజలు గుడుంబాను అరికట్టడం బాధ్యతగా భావించి కంకణ బద్దులై నడుంబిగించాలి. సామాజిక కార్యకర్త ఐత సంపత్.

# నీరుకుల్లా సర్పంచిగా తడక నీరజ శ్రీనివాస్

### గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు
### సర్పంచ్ నీరజ శ్రీనివాస్

**డిసెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి తడక నీరజశ్రీనివాస్ 372 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన గెలుపుకు కారణమైన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, కార్పొరేటర్ గద్దె బాబు, తెలంగాణ ఉద్యమ నాయకులు కత్తెరపల్లి దామోదర్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తరగల ప్రసాద్, సోషల్ మీడియా ఇంచార్జ్ బొజ్జ యువరాజ్ తదితరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. వారితో పాటు తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, గ్రామ ప్రజల సాకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడి గ్రామంలో ప్రజా పాలన సాగించి, రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.



# పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం..

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 17**



పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రురు బ్లాక్ తొర్రురు, పెద్దవంగర, రాయపర్తి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్‌లను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం

### వారి కుటుంబానికి అండగా ఉంటాం.



**మంగపేట డిసెంబర్18 ప్రభాతవార్త.** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ,దనసరి. అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల. అశోక్ సూచనలమేరకు,, మంగపేట మండలంలోని దోమెడ కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వర్లుకి ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్ జరిగి హన్మకొండ లోని కీర్తన హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా, వారిని కలిసి స్వయంగా మంత్రిసీతక్కతో ఫోన్ మాట్లాడించి, మెరుగైన చికిత్స అందించ టానికి తోడ్పతామని మంత్రితో సిబ్బందితో మాట్లాడించిన ములుగు యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం. సుమన్ రెడ్డి, యూత్ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అరుణ్, ప్రాంజల్, జిల్లా యూత్ నాయకులు బిజ్జ కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

**ధర్మసాగర్ డిసెంబర్ 17 ( ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లాధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధి రాంపూర్ గ్రామంలో యువతి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ధర్మసాగర్ పోలీసుల వివరాల ప్రకారం రాంపూర్ గ్రామానికి చెందిన ఆడెపు రమ రాజమోళి దంపతుల కూతురు ఆడెపుఅనూష(22) సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తుంది. అనూష ఒక యువకున్ని ప్రేమించి పెల్లి చేయమని ఇంట్లో వాల్లకు చెప్పింది. ఇరువురి ఇంట్లోవాల్లు ఒప్పుకున్నారు. కానీ వరంగల్ కు చెందిన యువతి హైదరాబాద్లో హాస్టల్ లో ఉంటూ ఆత్మహత్య చేసుకుంది. ఆ ఆత్మహత్యకు అనూష ప్రేమించి యువకుడే కారణమని అక్కడి పోలీస్ స్టేషన్ లో అభియోగం కేసు ఉందిని అనూషకు తెలిసింది. అప్పటి నుండి అనూష మనోవేదనకు గురై ఇంట్లోనే ఉండేది. బుధవారం ఉదయం 7గంటలకు ఇంట్లోని వంట రూములో చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఆడెపు రమ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు తెలిపారు.

# సర్పంచ్ అభ్యర్థి ఒడ్డేపల్లి చంద్రం ఘనవిజయం

**దామెర ప్రభాతవార్త బి**ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సింగరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థి ఒడ్డేపల్లి చంద్రం అధిక మెజారిటీతో గెలిచారు ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ తన గెలుపు కారణమైన పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి తదితరులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు. వారి తో పాటు ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని, గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడి గ్రామ అభివృద్ధలో తన వంతు కృషి చేస్తా అన్నారు.

# రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ డైరెక్టర్‌గా గుమ్మడి సోమయ్య

## అభినందనలు తెలిపిన మండల పార్టీ నాయకులు



**మంగపేట డిసెంబర్18, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో కాంగ్రెస్ పార్టీలో చాణక్యుడుగా పేరు ఉన్న కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అద్యక్షుడు గుమ్మడి సోమయ్యను రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ డైరెక్టర్ గా నియమిస్తు ప్రభుత్వం గత మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా పని చేసిన ఆయన డిగ్రీ చదవడంతో 2001లో మంగపేట మండలం జడ్పీటీసీగా పోటీ చేసి గెలుపొందారు. 2006 వారు పదవీ కాలం పూర్తవ్వగా 2006లో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు అప్పటి నుండి 2011 వరకు మేజర్ గ్రామ పంచాయితీ, పారిశ్రామిక ప్రాంతం అయిన కమలాపురం సర్పంచ్ గా భాద్యతలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉంటు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి పార్టీ ఒడి దుడుకుల్లో సైతం మండలంలో పార్టీని ముందుకు నడిపిన వ్యక్తిగా పార్టీ రాష్ట్ర పెద్దలలో మంచి పేరును సంపాదించారు. ప్రస్తుత రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలుగుదేశం పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన దగ్గర నుండి సీతక్క వెంటే ఉంటు తన భాద్యతలను నిర్వహించారు.నమ్మిన బంటుగా ముద్ర వేయంచుకున్నారు. ఏ ఎన్నికలు జరిగినా సోమయ్యే ముందుంటారు. పార్టీ పెద్దలకు అయనపై నమ్మకం. ఆయన పని తనాన్ని గుర్తించిన ప్రభుత్వ పెద్దలు ఆయనను రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ డైరెక్టర్ గా నియమిస్తు మంగళవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ ఉత్తర్వులను జారీ చేశారు. తనకు భాద్యతాయుతమైన పదవిని అప్పగించిన



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు, ఎం పి. బలరాం నాయక్ కు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి శాయ శక్తులా న్యాయం చేస్తానని,పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. పంచాయితీరాజ్ డైరెక్టర్ కు అభినందనల వెల్లువ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ డైరెక్టర్ గా ఎంపిక అయిన గుమ్మడి సోమయ్యకు స్థానికి నాయకులు శాలువాలు, పుష్ప గుచ్చాలను అందించి అభి నందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు కష్టానికి తగిన ఫలితం లభించిందని పార్టీని నమ్ముకున్న ఎవ్వరిని పార్టీ నిరాశ పరచదని అన్నారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు మైల జయరాంరెడ్డి, జల్లా సోషల్ మీడియా కో ఆర్టినేటర్ కర్రి నాగేంద్ర బాబు, కాంగ్రెస్ పార్టి బీసీ సెల్ జిల్లా ఉపాద్యక్షుడు పెద్ది నర్సింహారావు, కంగ్రెస్ పార్టీ కమలాపురం గ్రామ అద్యక్షుడు బేవర సత్య న్నారాయణ, మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మినర్సింహా స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ చిట్యాల పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాం రామ్మోహన్, గూడూరు రంజిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్‌గా భగవాన్ రెడ్డి నియామకం



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉంటూ, పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పనిచేస్తూ, ఉన్న మండలంలోని రామంజపూర్ గ్రామానికి చెందిన బైరెడ్డి భగవాన్ రెడ్డి ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. భగవాన్ రెడ్డి గతంలో రామప్ప నీటి సంఘం చైర్మన్ గా, ఆయన భార్య శోభారాణి 2006 నుండి రామంజపూర్ గ్రామ సర్పంచ్ గా, పనిచేసి సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. కాంగ్రెస్ పార్టీలో గత 40 సంవత్సరాలుగా ఉంటూ పార్టీకి, ప్రజలకు, సేవలందిస్తూ పేరు ప్రఖ్యాతలు చూరగొన్నారు. రామంజపూర్ గ్రామపంచాయతీలో ఇతర పార్టీలకు అవకాశం లేకుండా 1966 నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ లను ఎన్నుకోవడం రామంజపూర్ గ్రామ నాయకులతో పాటు భగవాన్ రెడ్డి నిరంతర కృషి పట్టుదల అని చెప్పుకోవడం విశేషం. భగవాన్ రెడ్డి



పనితనాన్ని గుర్తించిన ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గా నియమించడంతో మండల కాంగ్రెస్ నాయకులు శాలువలు పుష్ప గుచాలతో సన్మానించారు. ఆయన పదవి కోసం కృషి చేసిన మంత్రి సీతక్కతో పాటు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కు, కాంగ్రెస్ పెద్దలకు, భగవాన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి, సీనియర్ నాయ కులు బండి శ్రీనివాస్, మామిడి శెట్టి కోటి, ఐజేయి ములుగు జిల్లా ఉపాధ్య క్షులు బేతి సతీష్, నాయకులు మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, బుర్ర సమ్మయ్య,బిక్షపతి,రవీందర్,పవన్,తదితరకాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

## పొగ మంచులోను ఓటు వేయడానికి ఆసక్తి చూపిన ఓటర్లు

## మండల వ్యాప్తంగా 86 శాతం పోలింగ్ నమోదు...



**ప్రభాతవార్త వాజేడు** మండల వ్యాప్తంగా 19431 ఓట్లకు గాను 16769 ఓట్లు పోలవ్వగా మొత్తం 86 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ప్రశాంతంగా పోలింగ్ జరగగా ఉదయం జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్, ఓ ఎస్ డి శివంశివమ్ ఉపాధ్యాయ లు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని సంద ర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టే విధంగా అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు..మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో



భాగంగా బుధవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ కుమార్ వాజేడు వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, వాజేడు మండలం లోని చీకుపల్లి, గుమ్మడిదొడ్డి, చెరుకూరు, పెద్ద గొల్లగూడెం, కృష్ణాపురం, టేకుల గూడెం, కొప్పుసురు, గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అది కారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆయన వివరించారు.

ఏటూరునాగారం వార్త

# సోమల గడ్డ సర్పంచ్ నాగమణి సన్మానించిన సీతక్క

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని సోమలగడ్డ గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన తట్ర నాగమణి భీమయ్య లను మంత్రి సీతక్క బుధ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన అభివృద్ధితో కూడిన పరిపాలనను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ మరియు సోమలగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గుమ్మడి సోమయ్యకు ఘనంగా సన్మానం

మంగపేట డిసెంబర్18, ప్రభాతవార్త.



పంచాయతీ రాజ్ శాఖ లో రాష్ట్ర డైరెక్టర్ గా నియామకం అయిన సందర్భంగా ఆయనకు శాలువాతో హార్దిక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ చైర్మన్ బండ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం రోజున మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ, సర్పంచ్ ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ప్రజా క్షేత్రంలో నిరంతరం ప్రజాసేవ లో మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తు మంగపేట మండలం లో కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్ర వహిస్తున్న నా ఆత్మీయ సోదరులు గుమ్మడి సోమయ్య కి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ లో రాష్ట్ర డైరెక్టర్ గా నియామకం అయినందుకు శాలువా తో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, మాజీ మల్లూరు దేవస్థాన చైర్మన్ చిట్యాల పురుషోత్తం, నాయకులు. రంజీత్, శ్రీను, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

**డిసెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్లుగా గత పాలకులు మంత్రులతో శంకుస్థాపనలు చేసి రాజకీయ లబ్ధి పొందడానికే పరిమితమయ్యారని విమర్శించారు. వాస్తవంగా పనులు జరగని పరిస్థితిని మార్చి, మొదట రూ.5 కోట్లుగా ఉన్న భవన నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ.7 కోట్లకు రీ ఎస్టిమేట్ చేయించి, శంకుస్థాపనతో పాటు నిర్మాణ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు కుల బాంధవులు మాట్లాడుతూ, వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల్లో మున్నూరు కాపుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ గతంలో తమ కమ్యూనిటీకి తగిన ప్రాధాన్యం దక్కలేదని తెలిపారు. నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భవన నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లడం పట్ల సంతోషం వ్యక్తం




చేస్తూ, ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మానస రామప్రసాద్, విజయ లక్ష్మి ్ర సురేందర్ మరియు మున్నూరు కాపు పెద్దలు మంద ఐలయ్య, కటకం పెంటయ్య , గైనేని రాజన్ , కోరబోయిన సాంబయ్య, తోట వెంకన్న, దేవర కొండ విజయలక్ష్మి ్ర సురేందర్ , వేల్పుల మోహన్ రావు, పుప్పాల ప్రభాకర్, ఏనుగుల రాంప్రసాద్, కొత్త దశరథం, సాయిని రవీందర్ , పాటి శ్రీనివాస్ , మందాటి మహేందర్ , కనుకుంట్ల రవి కుమార్ , కందుల సృజన్ , పెరికారి శ్రీధర్ , పెంచాల గోపాల్ , బక్కి రాజ్కుమార్ , మాడిశెట్టి రాజకుమార్, సతీష్ , పుప్పాల రజిని కాంత్ , కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంక్షేమానికి అండగా ఉంటా

### నిర్ణీత గడువులోగా మున్నూరు కాపు భవనాన్ని పూర్తి చేయాలి

**డిసెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, మున్నూరు కాపు సంక్షేమ సంఘానికి అండగా ఉంటానన్నారు. గత పదేళ్లుగా కేవలం శంకుస్థాపనలకే పరిమితమైన ఈ భవన నిర్మాణాన్ని తమ ప్రభుత్వ హయాంలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ భవనం జిల్లా మున్నూరు కాపు సోదరులకు ఒక కీలక మైలురాయిగా నిలవడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడేలా ఆధునిక సౌకర్యాలతో నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కమిటీ కన్వీనర్గా ఇ.వి. శ్రీనివాస్ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, భవన నిర్మాణ కన్వీనర్గా తనను నియమించినందుకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, అలాగే వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవన నిర్మాణాన్ని నాణ్యతతో, పారదర్శకంగా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంద ఐలయ్య, కటకం పెంటయ్య , గైనేని రాజన్ , కోరబోయిన సాంబయ్య, తోట వెంకన్న, దేవర కొండ విజయలక్ష్మి ్ర సురేందర్ , వేల్పుల మోహన్ రావు, పుప్పాల ప్రభాకర్, ఏనుగుల రాంప్రసాద్, కొత్త దశరథం, సాయిని రవీందర్ , పాటి శ్రీనివాస్ , మందాటి మహేందర్ , కనుకుంట్ల రవి కుమార్ , కందుల సృజన్ , పెరికారి శ్రీధర్ , పెంచాల గోపాల్ , బక్కి రాజ్కుమార్ , మాడిశెట్టి రాజకుమార్, సతీష్ , పుప్పాల రజిని కాంత్ , తోట పవన్, కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్లో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ డే

**కాజిపేట్ డిసెంబర్17(ప్రభాతవార్త)**

పెన్షనర్ డే సందర్భంగా కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్లో రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,దేశ అభివృద్ధికి తమ జీవితాన్ని అంకితం చేసిన పెన్షనర్ల సేవలు అమూల ్యమని,పేరొ ్కన్నారు.ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగుల కృషి వల్లే నేడు వ్యవస్థలు బలంగా నిలబడ్డాయని అన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా సమాజానికిమార్గనిర్దేశకులుగా ఉండే పెన్షనర్ల అనుభవం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ పెన్షనర్లను ఎమ్మెల్యే సత్కరించి, వారికి




శుభాకాంక్షలు తెలియజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన ఆయన, తమ సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్,విజయ శ్రీరజాలి ,డివిజన్ అధ్యక్షులు అజ్గర్ నాయకులు గుంటి కుమార్,సిరిల్ లారెన్స్,ఇప్ప శ్రీకాంత్,మధు,సమ్మయ్య,పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రిని కలిసిన నూతన సర్పంచ్ కొర్ర గోపాల్

**భీమదేవరపల్లి: (ప్రభాతవార్త) డిసెంబర్ 17**



మండలంలోని నూతన గ్రామప ంచాయతీ గా ఏర్పడిన వీరభద్ర నగర్ సర్పంచ్ గా విజయం సాధించిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిశారు. మంత్రి నూతన సర్పంచ్ కొర్ర గోపాల్ , వార్డు సభ్యులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్తఫాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనబోయిన కుమార్ స్వామి , తదితరులు ఉన్నారు.

## పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు

### ప్రభుత్వాలు ఇచ్చే దయా ధర్మం కాదు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈ. నరసింహారెడ్డి

**డిసెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



బుధవారం 17 డిసెంబర్ జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ హనుమకొండ జిల్లా శాఖ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు పెన్షన్ సాధించిన మహానుభావుడు ధర్మ స్వరూప్ నకారా యొక్క ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఈ. నరసింహారెడ్డి మాట్లాడుతూపెన్షనర్లకు అతి పెద్ద పండుగ డిసెంబర్ 17 నేషనల్ పెన్షనర్స్ డే అని, పెన్షనర్స్ చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిన గౌరవ సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం పెన్షన్ అంటే బిక్ష కాదు పెన్షన్ అంటే ఉద్యోగి హక్కు ప్రభుత్వాలు ఇచ్చే దయా ధర్మం కాదు." అని జస్టిస్ వై. వి. చంద్రచూడ్, సుప్రీమ్ కోర్ట్ చీఫ్ జస్టిస్ ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం 17 డిసెంబర్ 1982లో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు అని అన్నారు.ఉద్యోగులకు పెన్షన్ సాధించిన 17 డిసెంబర్ ను జాతీయ పెన్షనర్ల దినోత్సవంగా 1983 నుండి జరుపుకుంటున్నాము. భారతదేశంలో పెన్షన్ కోసం పోరాడి సాధించి పెట్టిన స్వర్గీయ నకారా కి, అద్భుతమైన తీర్పునిచ్చి పెన్షనర్స్ అందరి మదిలిలో చిరస్థాయిగా నిలిచిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వై. వి.చంద్రచూడ్ కి సమావేశంలో పాల్గొన్నవారు అందరూ జోహార్లు అర్పించారు.నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లందరు సకాలంలో పెన్షన్ పొందుతూ ప్రశాంత జీవనం గడపడం వెనుక స్వర్గీయ ధరమ్ స్వరూప్ నకార (డి.యస్. నకార)చేసిన కృషి, సాగించిన పోరాటం చిరస్మరణీయం. మన దేశంలో పెన్షన్ పొందుతున్న పెన్షనర్స్ కు ఆయన చిరస్మరణీయుడు అని అన్నారు. ఆనాడు సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై.వి.చంద్రచూఢ్ మరియు ఓ.చిన్నపురెడ్డి , హరూల్ ఇస్లాం ,వి.డి. తుల్జాపూర్కర్ , డి.ఏ. దేశాయి ఈ ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 వాటి పూర్వాపరాలను పరిశీలించి 1982 డిశంబర్ 17 న చారిత్రాత్మక మైన తీర్పును వెలువరించినది అని ఈ నరసింహారెడ్డి అన్నారు.కొత్త ఆశలు చిగురించాయి. భవిష్యత్ పై విశ్వాసం ఏర్పడి, నకార పెన్షనర్లకు ఆశాజ్యోతి గా చరిత్రలో నిలచిపోయారు అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సమ్మారెడ్డి, అసోసియేట్స్ అధ్యక్షుడు ఎల్. ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏం. సింగారెడ్డి, చీఫ్ అడ్వైజర్ రత్నాకర్, జ్యోతి, రమణి, ఆగయ్య, కందుకూరి దేవదాసు, తిరుపతి రెడ్డి, రాధ, ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎల్. ప్రభాకర్ రెడ్డి, వి.రాజిరెడ్డి కె. రమేష్, రాజ కొమురమ్మ, సుధాకర్ రెడ్డి, కిష్టయ్య, కుమారస్వామి, చందర్రావు, కృష్ణమూర్తి, శ్యామ్ రావు తదితరులు 150 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యుడి ఆశయ సాధనే నా లక్ష్యం

**డాక్టర్ తిప్పని సుధాకర్**

**భీమదేవరపల్లి: (ప్రభాతవార్త) డిసెంబర్ 17**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ ప్రజా వైద్యులు స్వర్గీయ అప్పని సుధాకర్ ఆశయాలను నిరంతరం కొనసాగిస్తానని ఆయన మేనల్లుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ తిప్పని సుధాకర్ స్పష్టం చేశారు. బుధవారం నాడు భీమదేవరపల్లి మండల కేంద్రంలోని సాయినగర్ బస్టాండ్ కూడలిలో స్వర్గీయ సుధాకర్ 25వ వర్ధంతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పని సుధాకర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, తన మేనమామ అప్పని సుధాకర్ గారు ఈ ప్రాంత ప్రజలకు అలుపెరగని వైద్య సేవలు అందించి అందరి హృదయాల్లో 'ప్రజా వైద్యుని'గా చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన చూపిన సేవా మార్గంలోనే నడుస్తూ, ఈ ప్రాంత ప్రజలకు వైద్య పరంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ డాక్టర్ సుధాకర్ సతీమణి రమాదేవి, ఆయన సోదరుడు కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఉమాపతి గారు పాల్గొని సుధాకర్ గారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ నివాళి కార్యక్రమంలో ముల్కనూర్ నర్సింగ్ హోమ్ వైద్యులు, స్థానిక నాయకులు మరియు భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు



# వరంగల్ కమిషనరేట్ లో ఎన్నికలు ప్రశాంతం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ క్రైం డిసెంబర్ 17 ప్రభాతవార్త**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడు విడతలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈనెల 11వ తేదీ నుండి బుధవారం వరకు మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ బూతులను పర్యటించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అభ్యర్థులు, ప్రజలతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు డిసిపి నుండి హోంగార్డ్



స్థాయికి చెందిన వారు మొత్తం 2వేలకు పైగా పోలీసులు విధులు నిర్వహించారని తెలిపారు. ఎన్నికల తేదీలు ఖరారైన నాటి నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠినముగా ఎన్నికల నిబంధనలను అమలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా కమిషనరేట్ పరిధిలో మొత్తం ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. అలాగే గ్రామాల్లోను ముమ్మరంగా తనిఖీ నిర్వహించడం ద్వారా నేటి వరకు 6లక్షల74వేల రూపాయలతో పాటు, 128 కేసుల్లో సుమారు 12లక్షల42 వేల రూపాయల విలువ గల మద్యం సీసాలు, 49కేసుల్లో ఒక లక్ష 27వేల రూపాయల విలువగల 343 లీటర్ల గుడుంబాతో పాటు ఒక లక్ష 23వేల రూపాయల విలువ గంజాయిని పోలీసులు వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందని. ఎన్నిక సందర్భంగా లైసెన్స్ కలిగి వున్న మొత్తం 156 తుపాకులను స్వాధీనం చేసుకోవడంతో పాటు, గతంలో ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వ్యక్తులు రౌడీ షీటర్లు, అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి 432 కేసుల్లో మొత్తం 2,638 మందిని బైండోవర్ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.




## నూతన సర్పంచుల పదవీ బాధ్యతల స్వీకరణ వాయిదా

**డిసెంబర్ 22:గీసుగొండ డిసెంబర్ 17 ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్రంలోని నూతన గ్రామపంచాయతీ సర్పంచుపదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారోత్సవం (అప్పాయింటెడ్ డే) డేటు మారింది. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం ముందుగా డిసెంబర్ 20 న నిర్ణయించగా ఆరోజున సరైన ముహూర్తాలు లేవని ఆ తేదీని మార్చాలని ప్రజాప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు డిసెంబర్ 22 కు మారుస్తూ ప్రభుత్వ పంచాయితీ రాజ్ శాఖ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎన్నిక అయినా సర్పంచులందరూ డిసెంబర్ 22వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఈ మేరకు షెడ్యూల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## గీసుగొండ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమ నిర్వహణ

**గీసుగొండ డిసెంబర్ 17 ప్రభాతవార్త.**



సిరివెన్నెల గ్రామైక్య సంఘం, పేదరిక నిర్మూలన గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో రాంపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. వరంగల్ జిల్లా ఖిఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ ఖి "భాస్కరాచారి "మాట్లాడుతూ అందరూ ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కలిగి ఉండాలి అన్నారు. బ్యాంకు ఖాతాదారులందరూ వారి వయసును బట్టి "పీఎం ఎస్ బి వై" , "పిఎం జె జె బి వై" ఇన్సూరెన్స్ పథకాలను నమోదు చేసుకోవాలన్నారు. ఖాతాదారులందరూ ఆన్లైన్ డిజిటల్ సేవలను వినియోగించుకోవాలన్నారు. "సెర్ఫ్ సిసి బొజ్జ సురేశ్" మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అందరు జాగ్రత్తగా ఉండాలన్నారు. టోల్ ఫ్రీ నెంబరు 1930 ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏ రజిత, వివో ప్రతినిధులు స్రవంతి, రమ, రచన, సునీత, మరియు గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**వరంగల్ సిటీ డిసెంబర్ 17 ప్రభాతవార్త**



నగరంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ ఛాంబర్ లో డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నర్చురింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ లో భాగం గా నగరం లో 0 5 సం. మధ్య వయస్సు గల పిల్లల మానసిక వికాసం పక్వత కోసం అందుకు అనువైన కార్యక్రమాలకు డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు రూపకల్పన చేయాలని అన్నారు. డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు దేశం లోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వీడియోలను మేయర్ కమిషనర్ లు పరిశీలించారు. నగరంలో చేపట్టడానికి సాధ్య సాధ్యాలపై చర్చించారు. అధికారులను ప్రధాన భాగస్వామ్యం చేస్తూ రెండు వర్క్ షాప్ లు నిర్వహించి అవగాహన కలిగించి అందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఎస్ ఈ సత్యనారాయణ ఈ ఈ రవి కుమార్ డి ఈ కార్తీక్ రెడ్డి డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు సోహానీ గుప్తా ఎలెన్ వి ఎల్ ఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల అవగాహనలో భాగంగా రంగోళి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :**




కాకతీయ విశ్వవిద్యాలయ లైంగిక వేధింపుల వ్యతిరేక సెల్ ఆధ్వర్యంలో బుధవారం విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) లో లైంగిక వేధింపుల వ్యతిరేక సెల్ అవగాహనాలో భాగంగా రంగోలి కార్యక్రమం నిర్వహించినట్టు అందులో 18మంది విద్యార్థినిలు పాల్గొన్నట్లు తెలిపారు. వివిధ సామజిక, మహిళా సాధికార అంశాల పై రంగు రంగుల రంగవల్లులు వేసినట్టు, 18వ తేదిన క్యాంపస్, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ, క్యాంపస్‌లోని వివిధ విభాగాల విద్యార్థిని లకు ఇంగ్లీష్ విభాగంలో నిర్వహిస్తునట్టు, 5నిమిషాల వ్యవధిగల షార్ట్ ఫిలిం పోటిగా నిర్వహిస్తునట్టు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనాలని, విజేతలకు ఈనెల 20వ తేదిన సెనెట్ హాల్‌లో జరుగు ప్రత్యేక కార్యక్రమం లో బహుమతులు ప్రధానం చేస్తామని విశ్వవిద్యాలయ లైంగిక వేధింపుల వ్యతిరేక సెల్ సంచాలకులు డాక్టర్ ఆర్.మేఘనారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## కేయూ అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల సేవలు మరువలేనివి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :**

విశ్వవిద్యాలయ అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల సేవలు మరువలేనివి" అని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. పెన్షనర్స్ డే" సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలోని సెనెట్ హాల్, కామర్స్ కళాశాలలో నిర్వహించిన విశ్వవిద్యాలయ విశ్రాంత బోధనా, బోధనేతర ఉద్యోగుల పెన్షనర్స్ డే కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని బకాయిలను పూర్తిగా క్లియర్ చేసినట్లు, ఇకపై డి.ఏ (డియర్నెస్ అలవెన్స్)ను ప్రతీనెల క్రమం తప్పకుండా చెల్లించేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గోల్డెన్ జూబిలీ సంవత్సరంలోకి అడుగుపెట్టిన కాకతీయ విశ్వవిద్యాలయ కీర్తిని మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఒక దేవాలయంలాంటిదని, దాని అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఉందని, అదే దిశగా విశ్వవిద్యాలయ అభివృద్ధి కూడా సాగాలని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను సమర్పించాలని సూచించారు. బోధనా ఉద్యోగుల సమావేశంలో ఆచార్య ఎ.సదానందం, ఆచార్య రవీందర్, ఆచార్య వీరన్న, ఆచార్య ఎర్రగట్టు స్వామి, ఆచార్య కే. వెంకటనారాయణ, ఆచార్య రామిరెడ్డి, ఆచార్య సుధాకర్, ఆచార్య సమ్మయ్య పాల్గొన్నారు. అలాగే మాజీ ఉపకులపతులు ఆచార్య వి. గోపాల్ రెడ్డి, ఆచార్య ఇక్బాల్ అలీ, ఆచార్య సీతారామారావు తదితరులు హాజరయ్యారు. బోధనేతర ఉద్యోగుల సమావేశంలో డాక్టర్ సంజీవరావు, డాక్టర్ నాగేశ్వర్ రావు, నరసింహ మూర్తి, ఎన్.ఎస్.ఆర్.మూర్తి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కేయూ యువ క్రీడోత్సవాల బ్రోచరావిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :**

కాకతీయ యువ క్రీడోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ క్రీడలతోనే విద్యార్థి వికాసం కేయూ వీసీ ప్రో.కే.ప్రతాప్ రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల వేడుకలలో భాగంగా కాకతీయ యువ క్రీడోత్సవాలను వ్యాయామ కళాశాల, స్పోర్ట్స్ బోర్డ్ సహకారంతో విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని అనుబంధ కళాశాలల విద్యార్థుల కోసం డీన్, స్టూడెంట్ అఫైర్స్ నిర్వహిస్తున్నట్లు ప్రో.మామిడాల ఇస్తారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేయూ యువ క్రీడోత్సవాల బ్రోచర్‌ను బుధవారం వీసీ చాంబర్లో కే యూ వైస్ ఛాన్సలర్ ప్రో. కె. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రో.వి.రామచంద్రం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో. మామిడాల ఇస్తారి, వ్యాయామ కళాశాల



ప్రిన్సిపాల్ డా. భాస్కర్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రో. వెంకయ్యలు, పాలక మండలి సభ్యులు డా. చిర్ర రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రో. ప్రతాప్ రెడ్డి, ప్రో.వి. రామచంద్రం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, నాయకత్వ లక్షణాల పెంపుకు కీలకమని, కేయూ స్వర్ణోత్సవాల వేడుకల్లో భాగంగా యువ క్రీడోత్సవం విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి, జట్టు భావన, ఆరోగ్యకరమైన పోటీ మనస్తత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. డీన్, స్టూడెంట్స్ ఎఫైర్స్ ప్రో మామిడాల ఇస్తారి మాట్లాడుతూ ఈ యువ క్రీడోత్సవం ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందించడమే కాకుండా విద్యార్థులకు క్రీడల ద్వారా సమగ్ర అభివృద్ధి కల్పించడం, సమాన అవకాశాలు ఇవ్వడం, విశ్వవిద్యాలయం విలువలను ప్రతిబింబించేలా ఒక వేదికను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక చైతన్యానికి, ఆరోగ్యకరమైన జీవన విధానానికి దోహదపడతాయన్నారు.

# ప్రశాంతంగా మూడవ విడత ఎన్నికల ప్రక్రియ

### - పోలింగ్ తీరును పరిశీలించిన అబ్జర్వర్, ఎన్నికల అధికారి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మూడవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతుందని ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో దేవరుప్పుల, పాలకుర్తి మండలంలో పలు పోలింగ్ కేంద్రాలని ఎన్నికల అబ్జర్వర్, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం సందర్శించి ఓటింగ్



సరళిని, పోలింగ్ ఏర్పాట్లు, ఓటు వేసేందుకు ఏర్పాటుచేసిన ఓటింగ్ కంపార్ట్మెంట్, లైటింగ్, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ తదితర వివరాలను అలాగే పోలింగ్ కేంద్రాల పరిధిలో పరిస్థితులు, శాంతి భద్రతలు తదితర అంశాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి ఓట్ల లెక్కింపునకు సంబంధించిన సూచనలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారులకు పోలీస్ సిబ్బందికి పలు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.






# అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకునేలా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. పాలకుర్తి మండలంలోని తొర్రూర్ (జె) గ్రామ పంచాయతీ, బొమ్మెర గ్రామ



పంచాయతీల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణను, ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఓటర్ల క్యూలైన్ నిర్వహణ, తాగునీరు-శౌచాలయ సదుపాయాలు, వృద్ధులు, దివ్యాంగులకు ర్యాంపులు, భద్రతా ఏర్పాట్లు, లైటింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, శాంతియుతంగా జరగాలని ఆదేశించారు.




# 22న సర్పంచ్, వార్డుసభ్యుల పదవీ ప్రమాణ స్వీకారం

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, డిసెంబరు 17 ప్రభాతవార్త :

ఈనెల 22వ తేదీన గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డులుగా గెలుపొందిన అభ్యర్థుల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఇందుకు సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించినట్లు ప్రకటన ద్వారా తెలిపారు.



# దేవాలయ పునఃనిర్మాణానికి రూ.1.20లక్షలు విరాళం

బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని రామచంద్రాపురం గ్రామ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కుడికాల రవి వారి మిత్రులు నజుక ప్రవీణ్ కుబేడే, ప్రవీణ్ శామరావు కుబేడే దంపతులు రూ.1.20లక్షలు విరాళం అందించారు.



బలార్షా జిల్లా చంద్రపూర్ రాష్ట్రం మహారాష్ట్ర వాస్తవ్యులైన నజుక ప్రవీణ్ కుబేడే, ప్రవీణ్ శామరావు కుబేడే దంపతులు మన రామచంద్రాపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయమునకు స్టీల్ గ్రిల్స్ మూడు ప్రక్కల, శివ సీత రామాంజనేయ దేవాలయములకు మూడు గ్రిల్స్ డోర్స్ విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను రూ. 1,20లక్షలు విరాళముగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

# జనగామ వార్త

# సర్పంచ్‌లుగా గెలిచిన పీఏసీఎస్ డైరెక్టర్లకు సన్మానం

బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం పీఏసీఎస్ డైరెక్టర్లు ఉన్న ఇద్దరు డైరెక్టర్‌లు



సర్పంచ్‌గా గెలుపొందిన తమ్మడపల్లి సర్పంచ్ బేజాడి సిద్దులు, లింగంపల్లి సర్పంచ్ మద్దికుంట రాధారెడ్డి లను పిఎసిఎస్ పాలకవర్గం ఆధ్వర్యంలో సత్కరించి సన్మానించారు. సన్మానం చేసిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, డైరెక్టర్లు వేముల లక్ష్మణ్ గౌడ్, దాసారం శ్రీనివాస్, కానుగంటి బాలచందర్, గడిపే ప్రభాకర్, భాస్కర్, సీఈఓ కాషా బాలస్వామి, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ సీతారామాంజనేయస్వామి దేవస్థానానికి రూ.2.40లక్షల విరాళం

బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని రామచంద్రపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి పునః నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కీ.కుడికాల జనమ్మ -బాల సిద్దయ్య కోడలు, కుమారుడు కుడికాల మమత-రవి ఆలయం ముందు ధ్వజస్తంభన ప్రతిష్ఠాపన విరాళముగా రూ.2.40లక్షలు అందించనున్నట్లు తెలిపారు. దీనికిగాను రూ.2.40 (రెండు లక్షల నలభై వేల రూపాయలు) ధ్వజస్తంభన ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు, క్రేన్‌తోసహా ధ్వజస్తంభన ప్రతిష్ఠాపన పూర్తియ్యేవరకు అన్ని ఖర్చులు విరాళముగా అందించారు. ఈ కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య, మారోజు సత్యనారాయణ, ఆముదాల మల్లారెడ్డి, నాచగోని సిద్దేశ్వర్, సుంకే కనకయ్య, ఆముదాల ఇంద్రారెడ్డి, నర్మేట చంద్రమౌళి, పైసా నాగరాజు, కొన్నె బాలరాజు, ఆముదాల భూపాల్ రెడ్డి, వేములవాడ చంద్రమౌళి, జయరాములు, ఉత్కం శీను, పులిగిల్ల విశ్వనాథం, నేరెళ్ల రమేష్, బండపల్లి రవీందర్, కుడికాల భవ్య శ్రీ, కుడికాల జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో దేవతామూర్తులకు కళ్యాణ మహోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయంలో ప్రతిష్టాపించిన దేవతామూర్తులకు కళ్యాణ మహోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ 25వ మండల పూజ మహోత్సవ భాగంలో రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం అర్చకులు అప్పల మురళీకృష్ణ శర్మ, వర్ఝుల ఆదిత్య శర్మలు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం అర్చకులు కూడా రామకృష్ణ శర్మ, పవన్ శర్మ,హరీష్ శర్మ, శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణము అర్చకులు ఆరుట్ల రామాచార్యులు శ్రీధరాచార్యులు శ్రీ పల్లి దేవసేన సహిత



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణము అర్చకులు శ్రీ సముద్రాల సుదర్శన చార్యులు హర్షాచార్యులు నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ఊకల్, శ్రీ సువర్చలాదేవి సహిత ఆంజనేయస్వామి కళ్యాణము అర్చకులు శ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మ అవధాని లచే కళ్యాణ మహోత్సవాలు భక్తులు పల్లకీలలో దేవత మూర్తులను సేవ చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు ఒక్క వేదికపై ఐదుగురు దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవం చేయడం మొట్టమొదటిసారిగా భావిస్తూ భక్తులు గొప్పగా కళ్యాణం చూడడం ఆనందంతో కొనసాగా వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం చేయడం జరిగింది. శింగిరకొండ మాధవ శంకర్ గుప్త, సైఫా సురేష్ ,చింతల కమలాకర్ రెడ్డి ,దొడ్డ రవీందర్, మాదారం చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల వీరలింగం, వంగేటి గోవర్ధన్, దోమ కుంట్ల సదానందం, మాలే రాజేష్, చింతల నిరంజన్, దుబ్బ రమేష్, చిలువేరు వెంకటరాజ్యం, బండారుపల్లి చెంచారావు, మిడిదొడ్డి బాబురావు, పెన్నా రామనందం, అనంతుల రామనారాయణ, పబ్బా రమేష్, వదిన పెళ్లి శ్రీనివాస్, తక్కలపల్లి యుగంధర్ రావు, భూపతి లక్ష్మీనారాయణ, మాదాపూర్ రవీందర్, ఇరుక్కు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు తప్పని యూరియా కష్టాలు

## వేకువ జాము నుండే యూరియా కోసం క్యూ లైన్లు

నల్లబెల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త

ఆరుకాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు మళ్ళీ యూరియా కష్టాలు ప్రారంభమయ్యాయని రైతన్నల వాపోతున్నారు. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్లో గత రాత్రి యూరియా బస్తాలు వచ్చాయని తెలుసుకున్న రైతులు బుధవారం వేకువ జాము నుండే క్యూలైన్లో నిలబడి యూరియా కోసం బారులు తీరారు. అన్నదాతకు యూరియా అందాలంటే వ్యవసాయ శాఖ అధికారులు టోకెన్ ఇస్తేనే తప్ప షాపుల్లో యూరియా అన్నదాతలకు అందని పరిస్థితిలో ఉన్నామని అన్నదాతలు తమ బాధను వెళ్లవచ్చుకున్నారు. మరోపక్క యాసంగి పంటలతో పాటు ప్రస్తుతం సాగులో ఉన్న మిర్చి



పంట. మొక్కజొన్న పంటకు సైతం యూరియా బస్తాలు అవసరమైతాయని తెలిసిన ప్రభుత్వం ముందస్తుగా యూరియా బస్తాలను నిల్వ ఉంచకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సాగయ్యే పంటలకు అనుగుణంగా యూరియా బస్తాలు నిల్వ ఉంచకపోవడమే ఈ ఇబ్బందులకు కారణమని అన్నదాతల పేర్కొన్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తుగా అవసరమయ్యే యూరియాకు సంబంధించి నివేదికలు ప్రభుత్వానికి సమర్పించిన ప్రభుత్వం యూరియా నిల్వలు చేయకపోవడమే ఈ ఇబ్బందులని కారణమని పేర్కొన్నారు. రైతు పక్షపాతి అని చెప్పుకుంటున్న పాలకులు రాష్ట్ర ప్రభుత్వం ఇలా అన్నదాతలపై చిన్న చూపు చూస్తూ రైతన్నలకు సాగుకు సరిపోను యూరియాను అందించకపోవడం రైతు వ్యతిరేక ప్రభుత్వానికి నిదర్శనమని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి రాబోయే వ్యవసాయ పంట సాగు సీజన్ వరకు రైతులకు అవసరమైనన్ని యూరియా,డిఏపి, బస్తాలను ఇలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# బిల్లనాయక్ తండ యువకుడి అరుదైన ఘనత

## -క్యాన్సర్‌పై పరిశోధనతో డాక్టర్ మాలోతు రామ్మోహన్ శాస్త్రీయ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు

నల్లబెల్లి,డిసెంబర్17,ప్రభాతవార్త

తెలంగాణ గ్రామీణ ప్రాంతం నుండి అంతర్జాతీయ స్థాయికి చేరే ప్రతిభావంతులు ఎంతమంది ఉన్నారనే పాఠాన్ని మళ్లీ ఒకసారి బిల్లనాయక్ తండ యువకుడు డాక్టర్ మాలోతు రామ్మోహన్ నిరూపించారు. మారుమూల తండలోని సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన, కష్టాన్ని మాత్రమే మూలధనంగా చేసుకొని రసాయన శాస్త్ర రంగంలో అపూర్వ విజయాన్ని అందుకున్నారు. గ్రామీణ మూలాల నుండి శాస్త్రీయ మైలురాయికి నల్లబెల్లి మండలం బిల్లా నాయక్ తండ ఆయన పుట్టిపెరిగిన ఊరు. కుటుంబ పరిస్థితులు సాధారణమైనప్పటికీ, విద్యాభ్యాసంపై ఆయనకు ఉన్న తపన ఎప్పుడూ తగ్గలేదు. స్థానిక పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తిచేసి, ఆపై ఉన్నత విద్యకు నర్సంపేట, హైదరాబాద్‌లలో ప్రగతి సాధించారు. ఈ ప్రయాణంలో అనేక అడ్డంకులు ఎదురైనా, పట్టుదలతో ముందుకు సాగారు. క్యాన్సర్‌పై కొత్త దారులుఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ గంగాధర్ థలారి మార్గదర్శకత్వంలో రామ్మోహన్ చేసిన పరిశోధన శాస్త్రీయ వర్గాల్లో విశేషంగా ప్రశంసలు అందుకుంటోంది. ఆయన రూపొందించిన ✓థయాజోల్–టెట్రాహైడ్రోపైరిడిన్, నికోటినమైడ్, థయాజోల్ –టెట్రాహైడ్రోపైరిడిన్–పైరిడిన్



అనలాగ్‌లు" క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా పనిచేసే సామర్థ్యాన్ని విశ్లేషించే దిశగా కొత్త అధ్యాయం తెరిచాయి. ఈ ప్రయోగాత్మక ఫలితాలు భవిష్యత్‌లో ఔషధ పరిశోధనలకు మార్గదర్శకంగా ఉండే అవకాశముందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. కుటుంబం, గురువు, పట్టుదల – విజయం వెనుక మూలాలురామ్మోహన్ విజయంలో ఆయన కుటుంబం మదతు కీలకం. కుటుంబసభ్యుల ప్రోత్సాహం, గురువు మార్గనిర్దేశం, తన కృషి కలిసినపుడే ఈ స్థాయికి ఎదగగలిగానని ఆయన చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత కూడా ఉన్నత సాధన చేయగలదనే నమ్మకాన్నే ఈ విజయం మరింత బలపరుస్తుంది" అని ఆయన అన్నారు. యువతకు ప్రేరణగా మారిన రామ్మోహన్ ఈ విజయంతో బిల్లనాయక్ తండలో ఆనందం నెలకొంది. స్థానికులు, ఉపాధ్యాయులు ఆయనపై గర్వం వ్యక్తం చేస్తున్నారు. ఒక మారుమూల గ్రామంలో పుట్టి, ప్రపంచ శాస్త్రీయ వేదికపై తెలుగు యువకుడు పేరు నిలపడమే ఈ తరం యువతకు ప్రేరణగా నిలుస్తోంది. విద్యతో మార్పు సాధించవచ్చని రామ్మోహన్ చూపించిన ఈ ఉదాహరణ, గ్రామీణ ప్రాంత యవతలో కొత్త ఆశలు నింపుతోంది. అమ్మ నాన్న మలోత్ సరోజన, రతన్ సింగ్ అన్నయ్యలు రవీందర్ నాయక్, మహేందర్ నాయక్ అక్కయ్య కస్తూరీ బాయి, భార్య అపర్ణ యొక్క సహకారం తో పిహెచ్ డి పూర్తి చేశాడు.

# నర్సంపేట వార్త

## పెండింగ్ లో ఉన్న టెండర్ పనులను తిరిగి కొనసాగించాలి

నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త



పెండింగ్ లో ఉన్న టెండర్ పనులను తిరిగి కొనసాగించాలని నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగిల్లి వెంకటనారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం వారు మున్సిపల్ కమిషనర్‌కి బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధికై టియుఎఫ్ఐడిసిఓ నుండి 42 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని అట్టి నిధులతో కు కొనసాగుతున్న పనులు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న టెండర్ పనులను తిరిగి కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, ఎండి పాషా, శివరాత్రి స్వామి, గద్దె చంద్రమోళి, పెండం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు పైసా ప్రవీణ్, సంపంగి సాలయ్య, సంకినేని హనుమంతరావు, బైరి నాగరాజు, అలకుంట మురళి, సారంగం, పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ లో ఓటు వేసిన ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చివరి విడత మండలంలో జరుగుతుండగా ఎమ్మెల్యే దొంతి తన భార్య శాలిని రెడ్డి, కుమారుడు అవియుక్త రెడ్డి తో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం అమీనాబాద్ కు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రంలోని ఏడవ వార్డులో ఎమ్మెల్యే తో పాటు కుటుంబ సభ్యులంతా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## నవాబుపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సాయికృష్ణ.

చిట్యాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



మండలంలోని నవాబుపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామస్థాయి సమావేశం బుధవారం జరిగింది. కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ, గ్రామ శాఖ ఇన్చార్జి చిలుకల రాజ కొమురయ్య , మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడిగా మోతుకూరి సాయి కృష్ణ ను ఏకగ్రీవంగా నియమించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పర్లపల్లి రవిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పింగిలి జ్యోతి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాల్వ సమ్మిరెడ్డి, నాయకులు చింత నిప్పుల మధు, తీగల నాగరాజు, పింగిలి సతీష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## సీఎం, పీఎంకు కలెక్టర్ ద్వారా వినతి పత్రాల సమర్పణ

భూపాలపల్లి, డిసెంబర్17, ప్రభాతవార్త




పెన్షనర్లకు రావల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకఉ నగదు రహిత వైద్య సౌకర్యం, బకాయిలను విడుదల చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, పీఎం నరేంద్రమోడికి వినతి పత్రాలను పంపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులైన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అత్యధికులు దీర్ఘకాలిక వ్యాధులతో భాదపడుతూ తరచూ ఆసుపత్రులకు వెళ్లటం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో లక్షలాది రూపాయలను చెల్లించాల్సి వస్తుందని, కొంత మంది పెన్షనర్లు అట్టి డబ్బులను చెల్లించలేని పరిస్థితులలో మరణిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు సకాలంలో చెల్లించటం లేదని, కేవలం లక్ష లోపు బిల్లులను మాత్రమే చెల్లిస్తున్నారని, మూల పెన్షన్ నుండి 1 శాతం ఈహెచ్‌ఎస్ కోసం చెల్లించుటకు ప్రభుత్వం ఆమోదం తెలపాలని కోరారు. మార్చి 2024 తర్వాత పదవి విరమణ చేసిన పెన్షనర్‌లకు రావల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వం ప్రతి నెల 700 కోట్లు విడుదల చేసినా పెన్షనర్‌ల బకాయిలు మాత్రం చెల్లించబడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పగడాల అయిలయ్య, ఉపాధ్యక్షులు గాధం పోచయ్య, అసోసియేట్ అధ్యక్షులు అడప రాజయ్య, ధన్‌సింగ్. బిక్షపతి, రామన్న, ఠాకూర్ విక్రంసింగ్ తదితరులు పాల్గోన్నారు.

## నూతన సర్పంచ్ లను అభినందించిన మాజీ జెడ్పిటిసి

చిట్యాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

మండలంలోని కైలాపూర్, రామచంద్రపురం గ్రామాల నూతన సర్పంచులను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ అభినందించారు. బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లు గా కైలాపూర్ గ్రామంలో కొడారి ఓదెలు, రామచంద్రపురం సర్పంచిగా గాజే హేమలత అశోక్ లు గెలుపొందారు. ఈ మేరకు వారిని అభినందిస్తూ, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, ఆయా గ్రామాల బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## జంగేడులో వీధి శునకాలు, కోతుల స్వైర విహారం

### ఇంటి నుండి బయటికి రావాలంటే గ్రామస్తుల భయం

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:



భూపాలపల్లి మున్సిపాలిటీ 14వ వార్డు జంగేడు లో వీధి శునకాల స్వైర విహారం చేస్తున్నాయి .. వార్డు ప్రజలు బయటికి రావాలంటే ఏ పక్క నుండి శునకాలు, కోతులు దాడి చేస్తాయో అని గ్రామస్తులు కర్రలు పట్టుకొని తిరుగుతున్నారు.. భూపాలపల్లికి నూతనంగా వచ్చిన కమిషనర్ ఈ సమస్యపై పరిశీలించి పరిష్కారం చేయవలసిందిగా వార్డు ప్రజలు కోరుతున్నారు.

# రక్షణ సూత్రాలు పాటించాలి

భూపాలపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



సింగరేణి ఉద్యోగులందరూ విధిగా రక్షణ సూత్రాలు పాటించాలని తనిఖీ బృందం కన్వీనర్ జీవీ కోటిరెడ్డి భూపాలపల్లి ఏరియా ఇన్చార్జి జనరల్ మేనేజర్ కవీంద్ర కోరారు. 56వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా ఏరియా లోని గనుల వృత్తి శిక్షణా కేంద్రం ను తనిఖీ బృందం సభ్యులైన కన్వీనర్ కోటి రెడ్డి, కమిటీ సభ్యులు -భూపాలపల్లి ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ కవీంద్ర జీవీటీసీ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, పనిస్థల లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించే చర్యలు చేపట్టాలని సూచించారు. రక్షణ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఉద్యోగి భద్రతా నియమాలను తన బాధ్యతగా భావించి అమలు చేయాలని, చిన్న నిరక్ష ్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని హెచ్చరించారు. అలాగే వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం తప్పనిసరిగా చేయాలని, పని సమయంలో అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రక్షణ పక్షోత్సవాల ఉద్దేశ్యం కేవలం అవగాహనకే కాకుండా, శూన్య ప్రమాదాల లక్ష్యాన్ని సాధించడమే అని వారు స్పష్టం చేశారు. ఉద్యోగులు అందరూ భద్రతా సంస్కృతిని అలవర్చుకొని, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. గనిలో మరియు సర్ఫేస్ డిపార్ట్మెంట్లలో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగి గురి అయినప్పుడు ఉద్యోగికి అందించే (ఫస్ట్ ఎయిడ్) ప్రథమ చికిత్స గురించి ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ఫస్ట్ ఎయిడ్ మెంబెర్స్ ఉద్యోగులకు వివరించారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ భూపాలపల్లి ఏరియ వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో లఘు నాటిక అందరినీ ఆకర్షించుకుంది. ఈ కార్యక్రమములో మధుకర్‌డిజిఎం, వి.వెంకటరాజు (ఈ!!యం ), మేనేజర్ రామన్ వి పాఠక్, మహేశ్(డిజిఎం), ఆంజనేయులు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి, మోతాపలుకుల రమేశ్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి.మధుకర్ రెడ్డి, సింగరేణి అధికారుల సంఘం అద్యక్షులు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బాధితునికి మెరుగైన వైద్యం అందించాలి

భూపాలపల్లి,డిసెంబర్17, ప్రభాతవార్త



గాయపడిన బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవిపటేల్ డిమాండ్ చేశారు. పట్టణంలోనఇ వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కారల్‌మార్క్స్ కాలనీకి చెందిన మేస్త్రీ కన్నీవేని సత్యం ఇటీవల కేటికే 1వ గని సమీపంలో షెడ్ కట్టుతున్న క్రమంలో కిందపడి కాళ్లు విరగటం జరిగింది. ఈ క్రమంలో ఆసుపత్రిలో చికిత్స పొదుతుండగా రవిపటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ దుబ్యాల దేవేందర్‌రావు వద్ద పనిచేస్తున్న సత్యం షెడ్డుపై నుండి పడిన క్రమంలో కాళ్లు విరిగిపోగా ఇప్పటి వరకు పరామర్శించలేదన్నారు. కనవేని సత్యం కుటుంబాన్ని ఆదుకోవాలని, ఆసుపత్రి ఖర్చులు పూర్తిగా కాంట్రాక్టర్ భరించాలని డిమాండ్ చేశారు.

## అమెరికాలో మారధాను పోటీలో పతకం సాధించిన బుర్ర లాస్యగౌడ్

### 21 సంవత్సరాలకే ఐసీసీ కోచ్ లెవల్ వన్ సర్టిఫికెట్

### అభినందించిన అలాభామా యూనివర్సిటి అద్యాపకులు

భూపాలపల్లి, డిసెంబర్17, ప్రభాతవార్త

అమెరికాలోని అలాభామా స్టేట్స్ హన్స్ విల్ సీటీలో రాకెట్ సిటి మారధాన్ 21 కిలో మీటర్ల విభాగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బుర్ర లాస్యగౌడ్ మెడల్ సాధించటం జరిగింది. 21 కిలో మీటర్ల మారధాన్‌ను సాధించిన ఏకైక తెలంగాణ అమ్మాయి కావటం గమనార్హం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ కూతురు లాస్యగౌడ్ గతంలో అమెరికాలోని మీనాసోటా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించటంతో పాటు తెలంగాణ అండర్ 19 క్రికెట్ పోటీలలో పాల్గోన్ని అత్యుత్తమ ప్రతిభ కనబరచారు. ఈ విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జీఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డి అభినందనలు తెలిపారు. అదే విధంగా సింగరేణి స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పొక్కూరి చిన్న రాజయ్య, పూతల సమ్మయ్య, కోచ్ శ్రీనివాస్‌లు అభినందనలు తెలిపారు.



# ఎమ్మెల్యే కాదన్నా గెలిచి చూపించాం

**-సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుస్తాం**

**-కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వీరారెడ్డి**

**బయ్యారం, డిసెంబర్17, ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో ప్రజల తీర్పుతో కాంగ్రెస్ వాదులను గెలిపించుకున్నామని, ఎమ్మెల్యే కాదన్నా, దుర్మార్గుల పక్షాన ప్రచారం చేసినా పంచాయతీ ఎన్నికల్లో గెలిచామని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత నేత రేలా రాజిరెడ్డి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ మాజి మండల అధ్యక్షుడు రేలా ఆగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపిపి, పిసిసి రాష్ట్ర నాయకులు కిషన్‌నాయక్ మాట్లాడుతూ కులాల పేరుతో, మతాల పేరుతో పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన నాయకులను ఓడించాలని చూశారని, ఆ పాచిక పారకుండా ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని అన్నారు. ఈ నెల 14న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను ఓడించాలని ఎన్నో కుట్రలు పన్నారని పోలీసులతో ఇండ్లలలో సోదాలు నిర్వహించి అభ్యర్థులకు ఫోన్ చేసి భయభ్రాంతులకు గురిచేశారని అయినా బెదరకుండా ప్రజలు అసలైన కాంగ్రెస్ నాయకులను గెలిపించారని అన్నారు. భూ కబ్జాలు, రియల్ ఎస్టేట్ మాఫియా చేసే వారి మాటలు విని ఎమ్మెల్యే అసలైన నాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకులే కాదని మండలంలో ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇప్పటికైనా తన బుద్ధి మార్చుకొని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే అసలైన నాయకులను గుర్తించాలని లేనియెడల వారి రాజకీయ ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసమే పనిచేస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి అందజేస్తామని అన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు కాంగ్రెస్ నాయకులతో పొత్తు పేరు చెప్పుకొని వారి అడుగులకు మడుగులు వత్తారని, పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన అసలైన కాంగ్రెస్ నాయకులను ఓడించాలని కుట్రలు పన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయ్యారం సర్పంచ్‌గా గుగులోతు శాంతితో పాటు ఏడు వార్డులు కైవసం చేసుకొని ఉపసర్పంచ్‌గా ఏనుగుల ఉమ, జగ్గుతండాలో సర్పంచ్‌గా బొల్లి జయంతివెంకటకృష్ణతో పాటు ఆరు వార్డులను కైవసం చేసుకొని ఉప సర్పంచ్‌గా గుంజ వీరస్వామిని ఏన్నుకున్నట్లు తెలిపారు. మా గెలుపు పట్ల స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య వ్యతిరేకంగా ఉన్నారని, ఈ విషయంపై రాష్ట్ర పిసిసి, ముఖ్యమంత్రి, మంత్రులను కలసి తమ ఆవేదనను తెలుపుతామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకొని కాంగ్రెస్ పార్టీ జెండా మండలంలో ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కుల రాజకీయాలను మాని అందరం కలసి ఐక్యంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ గెలుపులో మహిళలతో పాటు మాడే బాబు, నామ బాబురావు, గుంజ శివ, కొండపల్లి లక్ష్మి, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, రెంటాల ఇంద్రారెడ్డి, నందగిరి భద్రయ్య, పెద్దినేని వెంకటేశ్వరరావు, తగిర సత్తిరెడ్డిలకు కీలకపాత్ర పోషించారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు పంచాయతీల వార్డు సభ్యులు సునిత, ఉమ, అజయ్, శాంత, సరిత, సావిత్రి, రాకేష్, స్వాతి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పెన్షనర్‌ల సమస్యలను పరిష్కరించాలి

**మహబూబాబాద్ టౌన్, డిసెంబర్17, ప్రభాతవార్త:**



పెన్షనర్‌ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి వివి నాగేంద్ర కోరారు. జాతీయ పెన్షనర్‌ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, దేశ ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు వినతిపత్రాలను పంపించడానికి జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పోకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ముఖ్యంగా నగదు రహిత వైద్యం, పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, మహేందర్, రత్నమాచారి, నారాయణ, సంకా బద్రినారాయణ, వెంకటేశ్వర్లు, మోహనరావు, రంగారెడ్డి, విష్ణువర్ధన్, రమణయ్య, ప్రవీణ్ కుమార్, రామచందర్, జమల్ఖాన్, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

## రైల్వే పరిశ్రమ సాధనకై ఐక్య పోరాటాలు నిర్వహిస్తాం

**మహబూబాబాద్ టౌన్, డిసెంబర్17, ప్రభాతవార్త:**



రైల్వే పరిశ్రమ సాధనకై ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి, సిపిఐ ఎం.ఎల్ మాస్‌లైన్, టిడిపి, బీఎస్పి పార్టీల నేతలు బి.విజయసారథి, సాదుల శ్రీనివాస్, ఘనపురపు అంజయ్య, మండల వెంకన్న, ఎడ్ల వేణుమాధవ్, కొండపల్లి రామచంద్రరావు, కొత్తపల్లి రవి, ఇస్సంపెల్లి ఉపేందర్‌లు మాట్లాడుతూ ప్రజా ఉద్యమం ద్వారానే రైల్వే ప్రాజెక్టును సాదిస్తామన్నారు. పరిశ్రమ సాధనలో ఎమ్మెల్యే మురళినాయక్, ఎంపి బలరాంనాయక్‌లు చొరవ చూపి బాధ్యత తీసుకోవాలన్నారు. రైల్వే సాధన పోరాటానికై రాజకీయ ఐక్యవేధిక, ప్రజాసంఘాల జెఎసిని కలుపుకుపోవాలని తీర్మానించామన్నారు. అజయ్‌సారథిరెడ్డి, సూర్నపు సోమయ్య, రవికుమార్, రాజుగౌడ్, లింగయ్య, ప్రేమ్‌చంద్‌వ్యాస్, సత్యం, సురేష్‌నాయుడు, రాజు, రాజన్న, రాజమౌళి, పెరుగు కుమార్, వెంకన్న, శ్రావణ్, పాపయ్య, నాగన్న, హిమానాయక్, పాపయ్య, వీరస్వామి, దేవెందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంటి బిడ్డకు కానిస్టేబుల్ కాపలా

**-ఒక వైపు ఉద్యోగ బాధ్యత.. మరోవైపు తల్లి ప్రేమ**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో మూడవ విడుత ఎన్నికల్లో భాగంగా కురవి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓ తల్లి చంటిపాపతో పోలింగ్ కేంద్రానికి రావడంతో అక్కడే ఉన్న కురవి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ తన ఉద్యోగ బాధ్యత నెరవేరుస్తూ పాప తల్లి ఓటు వేసి వచ్చే వరకు చంటిపాపను తీసుకొని ఓదార్చి మాతృప్రేమను చూపించింది. పోలీసులు ఎంత కఠినంగా ఉంటారో వారిలో అంత ప్రేమ కూడా దాగి ఉంటుందని ఈ రూపకంగా నిరూపితమైంది. దీంతో పలువురు మహిళా కానిస్టేబుల్‌ను అభినందించారు.



## కేటీఆర్ కాలనీ వాసులపై కేసులను ఎత్తివేయాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్17, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పట్టణంలోని కేటీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న వాలనీ వాసులపైపెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాలనీకి ఆనుకొని ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమార్కులు కబ్జాకు పాల్పడ్డారని కాలనీకి రహదారి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి భూమిపై సర్వే చేయించి కాలనీకి రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఆయన వెంట కాలనీవాసులు ఉన్నారు.

## ఉపాదిహామి చట్టాన్ని రద్దుచేసి పథకంగా మార్చడం దుర్మార్గం

**గార్ల, డిసెంబర్17, ప్రభాతవార్త:**



కేంద్రప్రభుత్వం ఉపాధిహామి చట్టాన్ని రద్దు చేసి పథకంగా మార్చడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.వెంకన్ననాయక్, బి.హరినాయక్‌లు తీవ్రంగా ఖండించారు. బుధవారం వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గర్ అండ్ అజీవిక మిషన్-2025 పేరుతో నూతన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదం కోసం పెట్టడం అనాలోచిత నిర్ణయమని దీంతో తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది గిరిజనులు ఉపాధికి దూరమై వలసలు వెళ్లే ప్రమాధం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధిహామి చట్టం స్థానంలో తెస్తున్న నూతన ఉపాధి పథకాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.

# ముందస్తు చికిత్సతో అంగవైకల్యాన్ని నివారించొచ్చు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాదిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవిరాథోడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 18 నుండి 31వరకు నిర్వహించే కుష్టు వ్యాది కేసుల గుర్తింపు కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారివారి క్షేత్రస్థాయిలో స్పర్శలేని మచ్చలు, రాగి వర్ణము కలిగిన మచ్చలు ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక వైద్యాధికారి వద్దకు పంపించి వ్యాది నిర్ధారించాలని కేసును గుర్తిస్తే పూర్తికాలం చికిత్స తీసుకునేలా ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని పెర్కొన్నారు. కుష్టువ్యాది వంశ పారంపర్యంగా వచ్చే వ్యాది కాదని దీనికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స లభిస్తుందన్నారు.

# ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం

- ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే
- అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి సోపానాలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలిగేడు మండలంలోని తన స్వగ్రామం అయిన శివపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును . ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు విడతలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని, నేడు బుధవారం రోజున జరుగుతున్న 3వ విడత ఎన్నికలలో 91 గ్రామపంచాయతీలకు ఆరు గ్రామాలు ఏకగ్రీవం కాగా, 85 గ్రామాలకు అలాగే 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైందని ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసేందుకు బారులు తీరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఒకటవ రెండవ విడత ఎన్నికలు పూర్తయి అని ప్రస్తుతం మూడో విడత జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దూసుకు పోతుందని రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచామని మరో మూడు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు పరుస్తామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని మరో మూడు సంవత్సరాల కాలంలో గ్రామాలలో అభివృద్ధి జరిగేందుకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి పరిచి రానున్న మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది అందరి బాధ్యత అని ప్రజలంతా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ సందర్శించిన మల్టీజోన్ ఐజి

### -పంచాయతీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను మల్టీజోన్1 ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి బుధవారం సందర్శించారు. పోలీస్ కమిషనరేట్ చేరుకున్న ఐజిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆర్మ్‌డ్ సాయిధ దళ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి, సిపి కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, సున్నిత/సాధారణ పోలింగ్ ప్రక్రియ, ఫలితాల వివరాలు, కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ, నేర నియంత్రణ కోసం చేపట్టుతున్న ముందస్తు చర్యలపై తదితర అంశాలపై సిపితో చర్చించడం జరిగింది. శాంతి భద్రత పరి రక్షణలో ఎటువంటి రాజీవ దడదని, నేరాల నివారణకు ఇంటె లిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, అదే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో సమన్వయం, గ్రామాలను సం దర్శించి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ, నిఘా బలోపేతం చేయాలని ఐజి సూచించారు. తర్వాత కమిషనరేట్ పరిధిలో నిర్మాణం దశలో ఉన్న పోలీస్ కమీషనర్ నివాస గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై వివరాలు తెలుసుకొన్నారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.

# సర్పంచిని సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని మొట్ల పల్లి సర్పంచిగా ఎన్నికైన తుల మనోహర్ రావు ను ఐటీ మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాదులో ని మంత్రి నివాసంలో కలిశారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మనోహర్ రావును శాలు వాతో సన్మానించి మిఠాయి తినిపించారు సర్పంచ్ మ నోహర్రావు కూడా మంత్రి శ్రీధర్ బాబుకు బొకే అందించి శాలువతో సత్కరించారు గ్రామ అభివృద్ధికి నా వంతు సహ కారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు

# కానిస్టేబుల్ ఆత్మహత్య

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన జరిగింది. కొమిరె గ్రామానికి చెందిన శివాజీ (35) సిరిస్లి జిల్లా పోలీస్ బెటాలియన్లో విధులు నిర్వహిస్తున్నాడు. తన వ్యవసాయ పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించిన అప్పటి మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మతునికి భార్య, కుమారుడు ఉన్నారు. శివాజీ మతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఏరియా వర్క్ షాప్‌లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో భద్రత తనిఖీ బృందం కన్వీనర్ సిడబ్ల్యూసి జీఎం ఈఅండ్ఎం ఎన్.దామోదర్ రావు, కమిటీ సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ దామోదర్ రావు మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ అధికారులు సూచించిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్‌ను తప్పనిసరిగా పాటిస్తే సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చి దిద్దవచ్చు అన్నారు. సీనియర్ ఉద్యోగుల సూచనలు సలహాలు తీసుకొని రక్షణ సూత్రాలను విధి నిర్వహణలో కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కె.వేలాద్రి, జి.దామోదర్, ఆదినారాయణ, నాగసాయి ప్రదీప్, కె.సుధాకర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ మధుసూదన్ , డిజీఎం రాముడు, వర్క్‌షాప్ డిజీఎం రామ్ రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్ ఉన్నారు.

తొర్రూరు వార్త

# కాటారం పంచాయతీ 'బిఆర్ఎస్' పాగా..

### -కాటారం సర్పంచ్‌గా పంతకాని సడవలి...!

### -'పాన' గుర్తుకు జై కొట్టిన పంచాయతీ ప్రజలు

కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ మూడవ దశ ఎన్నిక హోరాహోరీగా రసవత్తరంగా సాగింది. ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జాడీ మహేశ్వరి 'పేన్' గుర్తుతో పాటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బలపరిచిన పంతకాని సడవలి 'పాన' గుర్తుకు పంచాయతీ ప్రజలకు ఓటేసి జై కొట్టారు. గత కొన్ని రోజులుగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి నామినేషన్ల తిరస్కరణ అయ్యేటప్పటికీ బరిలో ఉన్నది తామే అని తెలిసి ఉన్నప్పటికీని నేనా..నువ్వా...అనే కోణంలో ప్రచారంతో పాటు ఓటర్ల వద్ద సానుభూతితో ముందుకు సాగారు. దీంతో పోలింగ్ అయిన ఓట్లతో పాటు విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. కాటారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొత్తం ఓట్లు 6వేల పై చిలుకు ఫోలవ్వగా 4వేల చిల్లర పోల్ అయినట్లు తెలిపారు. కాగా అందులో 'పాన' గుర్తు అభ్యర్థిగా ఉన్న పంతకాని సడవలికి అత్యధిక ఓట్లతో విజయం సాధించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో కాటారం పంచాయతీ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.




# చెన్నారావుపేట మండలంలో కాంగ్రెస్ విజయ దుందిబి

### -30 గ్రామాల్లో 19 కాంగ్రెస్, రెండు చోట్ల కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు, ఏడు గ్రామాల్లో బిఆర్ఎస్ గెలుపు

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త చెన్నారావుపేట మండలంలో జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయ దుందిబి మోగించారు. మొత్తం 30 గ్రామ పంచాయతీలకు గాను ఒక గ్రామంలో (అమృతండా)కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవం కాగా మిగతా 29 గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించారు. ఇందులో అమృతండా సర్పంచ్ బోడ వీర సింగ్(కాంగ్రెస్), అలాగే 16 చింతల తండా బానోతు విక్రమ్, అక్కల్‌చెడ భూక్య బుజ్జి, అమీనాబాద్ దార రంజిత్, బాపునగర్ మాలోతు రామచంద్ర, బోడ మాణిక్య తండా భూక్య ఉమా, బొజెర్వు కుసుమ సతీష్, చెరువు కొమ్ము తండా భూక్య మైబూసింగ్, ధర్మతండా బోడ రవి, గొల్లభామ తండా గుగులోతు బాలు, గొల్లపల్లి గుగులోతు నీలా, జోజిపేట లావుడియా చందు, ఖాదర్ పేట గూడ సంధ్య, కోనాపురం మైదం రాకేష్, లింగాపురం అనిత, పత్తి నాయక్ తండ జాటో జాటోతు పత్ని, పుల్లయ్యబోడు తండా భూక్యబద్రి, శంకరం తండా భూక్య లావణ్య, కాల్నాయక్ తండ లావుడియా తిరుపతి, ఎల్లాయిగూడెం జినుకల కనకమల్లు లు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా గెలుపొందారు అలాగే సూర్యాపేట తండాలో ధారావత్ ఈరి, కంది గడ్డ తండాలో సహదేవుడు జ్యోతి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా గెలుపొందారు.ఏడు గ్రామాల్లో టిఆర్ఎస్ పాగా... కాగా మండలంలోని ఏడు గ్రామాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ప్రధానంగా మండల కేంద్రం చెన్నారావుపేటతో పాటు మేజర్ గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. చెన్నారావుపేటలో కంది శ్వేత, జీడిగడ్డ తండాలో బానోతు వినోద, జల్లిలో యాట సుధాకర్, లింగగిరి లో మెడబోయిన రజిత, పాపయ్యపేటలో బుర్ర సుదర్శన్ గౌడ్, తిమ్మరాయిని పహాడ్ లో ధారావత్ రమేష్, ఉప్పరపల్లిలో చిలపాక అనితలు గెలుపొందారు.

# కాంగ్రెస్ కన్నాల గ్రామ ఇన్‌ఛార్జికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పాలకుర్తి మండలం కన్నాల గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపరిచిన మల్క రామస్వామి గెలుపునకు కృషి చేసిన, కన్నాల గ్రామ ఇన్‌ఛార్జి గుండేటి రాజేష్‌ను, నాగార్జునను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సయ్యద్ చాంద్ పాషా, వార్డు మెంబర్లు ఘనంగా సన్మానించారు.

# హోరాహోరీగా పంచాయతీ ఎన్నికలు

*ఖానాపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

మూడో విడత ఎన్నికల్లో భాగంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లుగా సాగింది. మండలంలో మొత్తం 21 గ్రామపంచాయతీలు ఉండగా దబీర్ పేట గ్రామపంచాయతీ ఏకగ్రీవం కావడంతో 20 గ్రామపంచాయతీలకు అధికారులు పటిష్ట బందోబస్తు మధ్య ఎన్నికల అధికారులు, పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపారు. ఖానాపురం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటుచేసిన హరిత పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ డా. సత్య శారద సందర్శించారు. ఎన్నికల్లో జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కు వచ్చే ఓటర్ల అందరికీ అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

-సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వీరే...

ఖానాపురంలో దాసరి రమేష్(బిఆర్ఎస్), బుధరావుపేట పెసరు రాణి(కాంగెస్), అశోక్ నగర్ జాడిఅచ్చుతం(కాంగ్రెస్), ధర్మరావుపేట మొండ్రాతి వెంకన్న(బిఆర్ఎస్), మంగళవారిపేట గొందిసుజాత(బిఆర్ఎస్), చిలకమ్మ తండా ధరావత్ మంజుల (కాంగ్రెస్), కిరీయాతండా బోడ విజయ (కాంగ్రెస్), బాలుతండా భానోతు సునీత(కాంగ్రెస్), రంగాపురం పిండి అనూష (కాంగ్రెస్), అయోధ్యనగర్ కూస విమల (బిఆర్ఎస్), మనుబోతులగడ్డ ఆబోతు శ్రీలత (బిఆర్ఎస్), రాగంపేట ఎలగందుల రాజు (కాంగ్రెస్), బండమీదిమామిడితండా బోడ రమేష్ (కాంగ్రెస్), వేపచెట్టుతండా మూడు దేవేందర్ (కాంగ్రెస్), చిలుకమ్మనగర్ బాదరబోయిన నరేష్ (బిఆర్ఎస్), కొడిథీమాట్ తండ లకావత్ వసంత (బిఆర్ఎస్), బద్రుతండ బానోతు వీరన్న (బిఆర్ఎస్), బోటిమీదితండా భూక్య భానుప్రసాద్ (కాంగ్రెస్), మంగళవారిపేట గొందిసుజాత (బిఆర్ఎస్) నాజీతండా బదావత్ బాలకిషన్ (బి ఆర్ఎస్) లు గెలుపొందారు.

# ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

**జిల్లాలో బుధవారం జరిగిన మూడో విడత మండలాల్లో**

**ప్రశాంతంగా పోలింగ్**

**నాలుగు మండలాల్లో 86.45 శాతం పోలింగ్ నమోదు**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

*హనుమకొండ బ్యూరో: డిసెంబర్ 17.*

గ్రామపంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ హనుమకొండ జిల్లాలోని నాలుగు మండలాల్లో బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. జిల్లాలో మూడో విడత ఎన్నికలలో భాగంగా ఆత్మకూరు, దామెర, నదికూడ, శాయంపేట మండలాల్లో ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగిందని పేర్కొన్నారు. నాలుగు మండలాల్లో పోలింగ్ శాతం 86.45 నమోదైయ్యింది. ఆయా మండలాల పరిధిలో ఓటు హక్కు ను వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటవరకు పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ కేంద్రాలలో సర్పంచ్, వార్డు స్థానాలకు పోలైన ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను ఎన్నికల అధికారులు మొదలుపెట్టారు. వార్డులు, సర్పంచ్ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు. మండలాల వారీగా పోలైన ఓట్లు ఆత్మకూర్ మండలంలో 24844 ఓట్లు పోల్ కాగా 87.43 పోలింగ్ శాతం నమోదయ్యింది. దామెర మండలంలో 19602 ఓట్లు పోల్ కాగా 89.58 పోలింగ్ శాతం, నడికూడ మండలంలో 23362 ఓట్లు పోల్ కాగా 85 పోలింగ్ శాతం, శాయంపేట మండలంలో 28436 ఓట్లు పోల్ కాగా 84.74 పోలింగ్ శాతం నమోదయింది. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 96244 ఓట్లు పోల్ కాగా 86.45 పోలింగ్ శాతం నమోదైయ్యింది. మూడు విడతలు ప్రశాంతం గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించగా జిల్లాలో మూడు దశలు ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మొదటి విడత ఎన్నికలు ఈ నెల 11వ తేదీన, 14న రెండో విడత ఎన్నికలు జరిగాయి. గ్రామపంచాయతీలకు మూడో విడత ఎన్నికలు బుధవారం (17వ తేదీన )జిల్లాలోని నాలుగు మండలాల్లో ప్రశాంతంగా ముగిశాయి. హనుమకొండ జిల్లాలో తొలి విడత లో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగగా, రెండో విడతలో ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఎన్నికలు జరిగాయి. మూడో విడతలో జిల్లాలోని ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాలకు సంబంధించిన గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు విడతల్లో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి.

# దామెర మండల కేంద్రం లో Brs బలపర్చిన గరిగే కల్పనా కృష్ణమూర్తి

**గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున**

**ధన్యవాదములు సర్పంచ్ గరిగే కల్పనా**

*దామెర ప్రభావార్త, 17.2025*

ఎమ్మెల్యే దగ్గర టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన దామెర మండల సర్పంచ్ అభ్యర్థి జరిగే కల్పన 570 మెజారిటీతో గెలిచారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన గెలుపు కారణమైన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, పొలం కృపాకర్ రెడ్డి, శంకర్, చిరంజీవి తదితరులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు. వారి తో పాటు ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని, గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడి గ్రామ అభివృద్ధలో తన వంతు కృషి చేస్తా అన్నారు.

# కామేపల్లి లో వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం

**ఆర్కేపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న ను సత్కరించిన అయ్యప్ప ట్రస్ట్**

**శబరిమలైకి తరలి వెళ్లిన అయ్యప్ప భక్తులు**

*కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లి లోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం బుధ వారం వైభవంగా జరిగింది. అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మొండ్రు పుల్లయ్య గురుస్వా మి, ఆరుద్ర బ్రహ్మం గురుస్వాముల ఆధ్వ ర్యంలో ఇరుముడి ఉత్స వం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. 41 రోజులు దీక్షలు ము గించుకొని భక్తులు శబరిమలై కి తరలి వెళ్తున్న నేపథ్యంలో అట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో మండల కేంద్రం మారుమోగిపోయింది. సాయిబాబా ఆలయం అయ్యప్ప స్వాము లు వారి బంధుమిత్రులు, గ్రామస్తులతో కిటకిటలాడిపోయింది. ఇరుముడి ఉత్స వంలో పాల్గొన్న రామకృష్ణాపురం నూతన సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న ను అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులు ఇరుముడులతో శబరిమలై కి ప్రత్యేక వాహనాలను తరలి వెళ్లారు. వారికి గ్రామస్తులు, బంధుమిత్రు లు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మొండ్రు మురళి గురు స్వామి, అజ్మీర బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి ప్రజాప్రతినిధులకు మంత్రి అభినందనలు..

*కూసుమంచి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :*

పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో కూసుమంచి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డుసభ్యులుగా కాంగ్రెస్ పార్టీనుంచి పోటీ చేసి గెలిచిన అభ్యర్థులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన కొండ క్రిష్ణవేణి, ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమణ, వార్డు సభ్యులు కొక్కిరేణి రామనాథం ఒకటవ వార్డు, రావుల ఉమ మూడవ వార్డు, బోడపట్ల శ్రీవిద్య నాలుగవ వార్డు, అంతోటి వెంకన్న ఏడవవార్డు, మహ్మద్ రఫీ తొమ్మిదవవార్డు, బండారుపల్లి రమాదేవి పదవవార్డు నుంచి విజయం సాధించిన సభ్యులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సుపరిపాలన అదించాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందేలా పాటుపడాలని కోరారు. మండలకేంద్రంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలు పాటుపడిన నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కూసుమంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# పంచాయతీపోరు లో కాంగ్రెస్ హవా

*గంగారం డిసెంబర్ 17 ప్రభాతవార్త*

మండలం లో పంచాయతీ పోరులో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ డంక మోగించారు మండలంలో మొత్తం 12 గ్రామ పంచాయతీలు ఉండగా జంగాలపల్లి కాంగ్రెస్, మడ గూడెం, కాంగ్రెస్, కోడి శాలమిట్ట స్వతంత్ర సర్పంచ్ స్థానలు ఏకగ్రీవం, కగా మిగతా తొమ్మిది పంచాయతీలకు బుధవారం పోలింగ్ నిర్వహించారు కౌంటింగ్ ప్రక్రియ అనంతరం ఐదు స్థానాల్లో కాంగ్రెస్ మూడు స్థానాల్లో బీ ఆర్ ఎస్, ఒకటి స్వతంత్రగా గెలుపొందారు మండలంలోని కోమట్ల గూడెం బావురుగొండ మర్రిగూడెం దుబ్బగూడం కామారం లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా చింతగూడెం పోనుగొండ్ల తిరుమల గండిలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు గంగారంలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు కాగా కొన్ని పంచాయతీల్లో ఉప సర్పంచ్ పదవులకు ఎన్నిక జరగగా కొన్ని పంచాయతీల్లో మరసటి రోజుకు వాయిదా పడినట్లు తెలిసింది కొన్ని పంచాయతీల్లో సర్పంచులు గా అతి స్వల్ప మెజారిటీతో గెలుపొందారు

# ముగిసిన మూడో విడత ఎన్నికలు

**నర్సంపేటలో పట్టు నిలుపుకున్న కాంగ్రెస్**

*నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

సానసిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మూడో విడత ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన సర్పంచ్ ఎన్నికలలో నర్సంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ పట్టు నిలుపుకోగా బిఆర్ఎస్ పార్టీ సైతం తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మండలంలో 82 శాతం పోలింగ్ జరిగింది. కాగా 19 గ్రామ పంచాయతీలకు గాను కాంగ్రెస్ పార్టీ 12 గ్రామాలు ఆధిపత్యం నిలుపుకోగా, బిఆర్ఎస్ 6 గ్రామాలలో, ఒక గ్రామంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన గ్రామాలలో దాసరిపల్లి అమ్మ పావని, బాంజీపేట కొయ్యల రాజు, ఇటుకలపల్లి మెరుగు శ్రీనివాస్, ఇప్పల తండా మెహబూబ్, లక్నే పల్లి ఐలోని రజిత, రామవరం అనిత, పాత ముగ్ధంపురం నను మాస కర్ణాకర్ గౌడ్, చిన్న గురిజాల రాగిరి కమలాకర్, జిజిఆర్ పల్లి భూస నరసయ్య, చంద్రయ్య పల్లి అజ్మీర వస్త్రం, గురిజాల రామచందర్రావు లు గెలుపొందగా బిఆర్ఎస్ పార్టీ కమ్మపల్లి మిట్ట గడుపుల లక్ష్మి, ఆకుల తండా కూకట్ల రవి, ముత్యాలమ్మ తండా బానోతు సురేష్, గుంటూరు పల్లి బానోతు కవిత, రాజుపేట బానోతు అకిల, భోజ్యానాయక్ తండ భూక్య లలితలు గెలవగా రాజేశ్వరరావు పల్లి గ్రామంలో ఇండిపెండెంట్ అభ్యర్థి బొజ్జ సుమంత్ గెలుపొందారు.

# వృద్ధురాలిని వీల్ చైర్‌లో తీసుకెళ్లి ఓటు వేయించిన ఎస్.ఐ వెంకట్రాజం

*వేములవాడ రూరల్ ప్రభాతవార్త:*

ఎన్నికల విధుల్లో బిజీగా ఉంటూనే పోలీసులు తమలోని మానవత్వాన్ని చాటుకుంటున్నారు. మూడో దశ ఎన్నికలలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రం వద్ద ఒక వృద్ధురాలు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి చేరుకుంది. అయితే వయస్సు పై బడటంతో ఆమె నడవలేక ఇబ్బంది పడుతుండటంతో అక్కడే విధుల్లో ఉన్న వేములవాడ రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం గమనించారు. వెంటనే స్పందించిన ఆయన స్వయంగా ఆమెను వీల్ చైర్ లో పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లారు. ఆమె ఓటు వేసే ప్రక్రియ పూర్తయ్యే వరకు దగ్గరుండి సాయం అందించారు. ఖాకీ డ్రెస్సులో ఉన్నది కేవలం రక్షకులే కాదు సేవా దృక్పథం ఉన్న మనుషులని ఆయన మరోసారి నిరూపించారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం

*చందుర్తి, డిసెంబర్ 17: ప్రభాతవార్త:*

చందుర్తి మండల వ్యాప్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచుల, వార్డుసభ్యులకు, బుధవారం మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఘనంగా శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా చిలుక పెంటయ్య మాట్లాడుతూ ప్రజా జీవితంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రశాంతంగా మూడవ విడత పోలింగ్

**- 88.48శాతం పోలింగ్ నమోదు**

**- పోలింగ్ పరిశీలించిన అబ్జర్వర్ రవికిరణ్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల





అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగిన పోలింగ్‌లో 88.48శాతం నమోదు అయ్యిందన్నారు. మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో దేవరుప్పుల, పాలకుర్తి మండలంలో పలు పోలింగ్ కేంద్రాలని ఎన్నికల అబ్జర్వర్, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి ఓటింగ్ సరళిని, పోలింగ్ ఏర్పాట్లు, ఓటు వేసేందుకు ఏర్పాటుచేసిన ఓటింగ్ కంపార్ట్మెంట్, లైటింగ్, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ తదితర వివరాలను అలాగే పోలింగ్ కేంద్రాల పరిధిలో పరిస్థితులు, శాంతి భద్రతలు తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను, పోలింగ్ అధికారుల పనితీరును అబ్జర్వర్, కలెక్టర్ దగ్గరుండి పరిశీలించి ఆర్వోలకు, మైక్రో అబ్జర్వర్‌లకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

**- 88.48శాతం పోలింగ్ నమోదు..:**

దేవరుప్పుల మండలంలో 18455మంది పురుష ఓటర్లు ఉండగా 18585మంది మహిళా ఓటర్లతో మొత్తం 37040ఓట్లకు గాను అందులో ఉదయం 9గంటలకు 9264ఓట్లు పోల్‌కాగా, 11గంటల వరకు 20735ఓట్లు పోల్ అయ్యాయని, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 32462ఓట్లు పోల్‌కాగా మొత్తం 33373ఓట్లతో 90.10శాతం ఓటింగ్ నమోదు అయ్యిందన్నారు. అదేవిధంగా పాలకుర్తి మండలంలో 25578మంది పురుష ఓటర్లు, 26090మంది మహిళా ఓటర్లు కలిపి మొత్తం 51669మంది ఉండగా అందులో ఉదయం 9గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 12960ఓటింగ్ నమోదు కాగా, 11గంటల వరకు 25722ఓట్లు నమోదు అయ్యాయని, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 41366ఓట్లు నమోదు అయ్యాయని, మొత్తం పోలింగ్ అనంతరం 45566 ఓటింగ్‌తో 88.19శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. అలాగే కొడకండ్ల మండలంలో 14202మంది పురుష ఓటర్లు కాగా, 14468మంది మహిళా ఓటర్లతో మొత్తం 28672మంది ఓటర్లు ఉండగా, ఉదయం 9గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 4203ఓట్లు పోల్ నమోదు కాగా, 11గంటల వరకు 14364ఓట్లు పోల్ అయ్యాయని, మధ్యాహ్నం



ఒంటిగంట వరకు 23910ఓట్లు నమోదు కాగా, మొత్తం ఓటింగ్ ముగిసే సరికి 24921ఓటింగ్‌తో 86.92శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మూడవ విడత పోలింగ్

**-పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మూడవ విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ నేపథ్యంలో బుధవారం వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం నర్సంపేట మండలం: లక్నేపల్లి ఇటుకాలపల్లి, పోలింగ్ కేంద్రాలు, ఖనాపూర్ మండలం: ఖనాపూర్, రాగంపేట పోలింగ్ కేంద్రాలు, చెన్నారావుపేట మండలం: ఉప్పరపల్లి, తిమ్మరాయనిపహాద్ పోలింగ్ కేంద్రాలు, నెక్కొండ మండలం: రెడ్లవాడ, ఆలంఖానిపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన హరిత ( గ్రీన్) పోలింగ్ కేంద్రాలతో పాటు పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్





కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, సిబ్బంది డ్యూటీల అమలు, పోలింగ్ సాగుతున్న విధానం, భద్రతా చర్యలు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. సమర్థవంతమైన పోలింగ్ నిర్వహణకు సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో ఏ విధమైన నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని, ప్రతి ఓటరికి సౌకర్యవంతమైన, అంతరాయం లేని వాతావరణం కల్పించడం సిబ్బందిపై నున్న ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, పారదర్శకత, నిబంధనల ఖచ్చితమైన అమలు అత్యంత ఔచిత్యం కలదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటింగ్ శాతం పెంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఎన్నికల సూచనల మేరకు జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొదటి, రెండవ విడతలలో హరిత పోలింగ్ కేంద్రాలలో మిగతా పోలింగ్ కేంద్రాల కంటే సుమారు 3 శాతం పోలింగ్ పెరిగిందని, గ్రీన్ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందని, తద్వారా పోలింగ్ శాతం మరింత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

మూడవ విడతలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని, నాలుగు మండలాల్లోని 110 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు మొత్తం 282 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు గాను 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని, ఇతర పోలింగ్ స్టేషన్లలో వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా ఎప్పటికపుడు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడత లో పోలింగ్ 86 శాతం, రెండో విడతలో పోలింగ్ 88 శాతం నమోదు కావడంతో, పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## కేయూ ఇంటర్ కాలేజియెట్ అథ్లెటిక్ మీట్

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ యెట్ అథ్లెటిక్ మీట్ 2025 -26 ఫర్ మెన్ అండ్ వుమెన్ ఈనెల 19,20 తేదీలలో కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో జరుగుతాయని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మొదటి రోజున అనగా 19న ఉదయం కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. మనోహర్ ఈ క్రీడ పోటీలను ఉదయం 9గంటలకు ప్రారంభిస్తారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి అన్ని డిగ్రీ పీ.జి కళాశాలల క్రీడాకారులు దాదాపు 300మంది క్రీడాకారులు మెన్ వుమెన్ వివిధ క్రీడల్లో పాల్గొంటారు అని కె.యు స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ తెలిపారు. 20న జరిగే క్రీడల ముగింపు కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి రామచంద్రం, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మనోహర్ పాల్గొని వివిధ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేస్తారని ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. కుమార్‌స్వామి తెలిపారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అప్రతమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**




జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం కాటారం మండలంలోని సుందర్‌రాజుపేట, కాటారం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ శాంతియుతంగా, పారదర్శకంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కాటారం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్లు లెక్కింపు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లెక్కింపుకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది సమన్వయం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహాదేవపూర్ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎస్పీ సంకీర్త్‌తో కలిసి పోలింగ్, ఓట్లు లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి, తహసీల్దార్‌లు, ఎంపిడిఓ, ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి గ్రస్థులపై లెప్రసీ సర్వే

**కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జయశంకర్ భూపాలపల్లి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి అనే అంశంతో జిల్లాలో ఇంటింటి సర్వేతో కుష్ఠి వ్యాధి గ్రస్తులను గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ జిల్లాలో వైద్యాధికారులతో లెప్రసీ సర్వేపై సమీక్షి ంచారు. ఈనెల 18 నుంచి 31 వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కుష్ఠి వ్యాధి చర్మానికి నరాలకు సోకుతుందన్నారు. ఎండిటి(బహుళ ఔషధ చికిత్స) ద్వారా వ్యాధి ఆరు నెలల నుండి 12 నెలలకు పూర్తిగా నయమవుతుందని వివరించారు. చర్మంపై రాగి రంగు మచ్చలు ఉండి ఉండదని చికిత్స కోసం దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్‌ను సంప్రదించాలని కోరారు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దేవేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు పిఎంఓ మల్లయ్య, డిపిఎంఓ ఏరియా నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.